సూర్య
www.suryaa.com
శనివారం 17, ఫిబ్రవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి



8 లో..

# గంజాయి మత్తులో గూడెం

2 లో..



- నిషా మైకంలో జోగుతున్న యువత
- గంజాయి సేవిస్తూ అర్ధరాత్రి వరకు షికార్లు
- వ్యసనాలకు దగ్గరై నేరాలకు, చోరీలకు పాల్పడుతున్న యువకులు
- నిర్మానుష ప్రదేశాలే వీరి అడ్డాలు
- అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలంటున్న తల్లిదండ్రులు


కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - గంజాయి విషవలయంలో చిక్కి కొత్తగూడెం యువత చిత్తవుతున్నారు. మత్తులో కానరానిలోకంలో విహరిస్తూ భవిష్యత్తుని అంధకారం చేసుకుంటున్నారు. వ్యసనాలకు బానిసలై దాడులకు, చోరిలకి పాల్పడుతున్నారు. తనా మన బేధం మరచి మోసాలకు తెగ బడుతున్నారు. ఇటీవల వరుసగా పట్టుబడుతున్న వేల టన్నుల గంజాయి తోపాటు గాంజా సేవిస్తూ పట్టుబడుతున్న యువకులను చూస్తేనే దాని తీవ్రత ఏస్థాయిలో ఉందో అర్థమవుతుంది.

## కార్పోరేట్‌కు ఊడిగం చేస్తున్న బిజెపిని సాగనంపుదాం



2 లో..

## జఫర్ బావిని పరిశీలించిన తుమ్మల యుగంధర్



8 లో..

## జిల్లాలో బంద్ ప్రశాంతం





8 లో..



# గ్రామాలభివృద్దే నా లక్ష్యం

**- బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు**


కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మారుమూల గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తన ఎంపీ నిధులను పెద్ద ఎత్తున ఖర్చు చేసినట్లు బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాజాగా భద్రాద్రి జిల్లా అభివృద్ధికి తన ఎంపీ నిధుల నుంచి రూ. 1,17,50,500 లను మంజూరు చేసినట్లు నామ వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని,స్థానిక ప్రజా ప్రతినిధులు, బడుగు, బలహీన వర్గాలు, పేద ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని, ఈ నిధులను కేటాయించినట్లు చెప్పారు. స్థానికంగా రూ. 250 నుండి రూ 2000 వ వరకు గంజాయిని వివిధ పేర్లతో నార్మల్, గ్రీన్, ఎల్ఎస్జి, కోన్, చాక్లెట్ పేర్లతో పలు రూపంలో యువత, విద్యార్థుల చెంతకు చేరవేస్తున్నారని సమాచారం. నిర్మానుష ప్రదేశాలను అడ్డాలుగా మార్చుకొని గుట్టుచప్పుడు కాకుండా వీరి వ్యాపారం సాగిస్తున్నారు.



2 లో..

# గంజాయి మత్తు లో గూడెం





-యువత సమాజంలో వస్తున్న మార్పులకు త్వరగా ఆకర్షితులవుతారు.



ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన కొందరు యువత గంజాయికి అలవాటుపడి బంగారు భవితను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. చెడువ్యాసనాలకు అలవాటు పడి చోరీలకు పాల్పడుతున్నారు. సమయానికి డబ్బులు ఇవ్వకపోతే కుటుంబ సభ్యులపై దాడులకు సైతం వెనకాడటం లేదు. ఒకనాడు పట్టణాలకు మాత్రమే పరిమితమైన ఈ దందా నేడు చాపకింద నీరులా గల్లీ గల్లీకి పాకుతుంది.కొంతకాలంగా గంజాయి అమ్మకాలపై పోలీసులు గట్టి నిఘా పెట్టినప్పటికీ నిఘా కళ్లు గప్పి ద్విచక్ర వాహనాలపై గంజాయి రవాణా చేస్తూ ఇతర ప్రదేశాలకు చేరవేస్తున్నారు. బైక్ లోని ట్యాంక్ లో లోడ్ చేసుకొని విహారాయత్రకు వెళ్లినట్లు సీలేరు, చత్తీస్గడ్, ఆంధ్రప్రదేశ్ నుండి తేస్తున్నట్లు సమాచారం.

-యుక్త వయస్సులోనే అనారోగ్యంపాలు..

యువత వ్యసనాలకు బానిసలుగా మారుతుండడంతో ఉత్సాహంతో ఉరకలెత్తాల్సిన యువకులు గంజాయి మత్తులో యుక్త వయస్సులోనే అనారోగ్యంపాలవుతున్నారు. బాధితుల్లో దాదాపు 80 శాతం మంది గంజాయి, మద్యం వంటివి ఎక్కువగా తీసుకుంటున్నట్లు సమాచారం. యువత మొదట సిగరేట్లకు అలవాటుపడి ఆ తర్వాత క్రమంగా గంజాయికి బానిసలవుతున్నారు. గంజాయి వ్యాపారం చేసే వారిలో కొందరు 30ఏళ్లలోపు యువకులే కావడం గమనార్హం. యువతే లక్ష్యంగా గంజాయిని విక్రయిస్తుండగా, వీటికి అలవాటుపడి బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మాదకద్రవ్యాల వల్ల జరుగుతున్న నష్టాలను యువకుల్లో అవగాహన కల్పించి, స్థానికంగా గంజాయి ని విక్కరిస్తున్న వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# నరేంద్ర మోడీ ప్రభుత్వం పై కన్నెర్ర చేసిన అఖిల పక్షాలు..





**- కేంద్ర ప్రభుత్వాన్ని బొంద పెడతాం**

**- సిపిఐ పార్టీ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - నరేంద్ర మోడీ నిరంకుశ పాలనకు కేంద్ర ప్రభుత్వంపై అఖిలపక్షాలు కన్నెర చేశాయి. నరేంద్ర మోడీ హింసాత్మక పాలనకు చరమగీతం పాడి రాక్షస పాలనకు తుద ముట్టించాలని అఖిలపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం భారత్ గ్రామీణ ప్రాంతాల బందును విజయవంతం చేశారు. ఈ క్రమంలోనే మండల అఖిలపక్షాల ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం నుండి మందలపల్లి చౌరస్తా వరకు మోటార్ సైకిళ్లతో, ఆటోలతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి నరేంద్ర మోడీ ప్రభుత్వం పై విమర్శల నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మందలపల్లి జాతీయ ప్రధాన రహదారిపై నిరసన తెలియజేస్తూ అఖిలపక్ష నాయకులు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై దుమ్మెత్తి పోశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా భారతదేశ వ్యాప్తంగా నేడు చేపడుతున్న భారత గ్రామీణ బంద్ కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకులు పాల్గొని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలనే ఉద్దేశంతో కలిసి నడుస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో శాంతియుతంగా రైతుల హక్కులను సాధించుకోవడం కోసం రైతులు చేస్తున్న ఆందోళనను తిప్పి కొట్టి అతి కిరాతకంగా రైతులపై లాఠీ చార్జీలు చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులమతాలను రెచ్చగొట్టి పలు కుటుంబాలలో చిచ్చుపెట్టే నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు. ఈ దిశలోనే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతు కార్మిక కర్షకులను బూటకపు మాటలతో మోసం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తుంగలో తొక్కాలన్నారు అంతేకాకుండా సమస్యల పరిష్కారం కోసం రోడ్డు ఎక్కిన రైతులపై భాష్పాయువులు ప్రయోగించి రైతులను పలు చిత్రహింసలకు గురి చేశారన్నారు. శుక్రవారం జరిగిన భారత గ్రామీణ బందుకు అఖిలపక్షాలు అన్నీ కలిసి వచ్చి బందును విజయవంతం చేశాయి. పట్టణంలో ఉన్న వ్యాపార సముదాయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, చిన్నపాటి దుకాణదారులు, భారత గ్రామీణ బంద్ కు మద్దతు పలికి స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి షేక్ దస్తగీర్, జిల్లా సభ్యులు శివకృష్ణ, సహాయ కార్యదర్శి ధర్మా, యార్లగడ్డ మణికంఠ, దొంగా లక్ష్మి నారాయణ, శ్రీమన్నారాయణ, నక్కా నాగమణి, వీరలక్ష్మి, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు అమర్లపూడి రాము, తోడెం దుర్గక్క, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, చిన్నంశెట్టి యుగంధర్, కక్కిరాల రమేష్, అత్తులూరి వెంకటరామారావు, పసుమర్తి పెద్దబాబు, నరేష్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు,దొడ్డా లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి వలీ పాషా, భోగి సత్యం,బి ఆర్ యస్ నాయకులు యార్లగడ్డ బాబు, పానుగంటి చిట్టిబాబు, పండూరి వీరబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాలభివృద్దే నా లక్ష్యం

జిల్లాలోని అశ్వారావుపేట, చంద్రుగొండ, దమ్మపేట, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాలకు చెందిన గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, కల్వర్టులు, అంగన్‌వాడీ కేంద్రాలు, స్కూళ్ల ప్రహరీగోడల నిర్మాణాలకు గాను ఈ నిధులు మంజూరు చేశామని తెలిపారు. అశ్వారావుపేట మండలం వినాయకపురం, దురదపాడు, గుమ్మడివల్లి, మల్లాయిగూడెం, చంద్రుగొండ మండలం మద్దుకూరు, పోకలగూడెం, తిప్పనపల్లి , రావికంపాడు, దమ్మపేట మండలం ఆర్లపెంట, పట్వారిగూడెం, అంకంపాలెం, చుంచుపల్లి మండలం విద్యానగర్, త్రీ ఇంక్లయిన్, పెనగడప, లక్ష్మీదేవిపల్లి మండలం సంజయ్ నగర్, శ్రీనగర్‌కాలనీ తదితర గ్రామాల్లో తన ఎంపీ నిధులతో పనులు చేపట్టనున్నట్లు నామ చెప్పారు. అతి త్వరలోనే ఈ పనులన్నింటికి శంకుస్థాపనలు చేసి, పనులు ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు భద్రాద్రి జిల్లాలోని గ్రామాలభివృద్ధికి తన ఎంపీ నిధులను పెద్ద ఎత్తున కేటాయించి, ఖర్చు చేయడం జరుగుతుందని నామ నాగేశ్వరరావు తెలిపారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో



టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్): మండలంలోని రోల్లపాడు, 9వ మైల్ తండా, బేతంపూడి, గోల్యా తండా గ్రామ పంచాయతీల లోనీ నర్సరీలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. రవీందర్రావు శుక్రవారం పరిశీలించారు. తెలంగాణకు హరితహారం పథకం లో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీలను పరిశీలించి పలు సూచనలు చేశారు . ప్రతి నర్సరీలో అన్ని విత్తనాలు మొలకెత్తే విధంగా పెంచాలని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం మొక్కలకు నీరు పెట్టాలని, కలుపు లేకుండా చూడాలని సిబ్బంది ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి లక్ష్మి గణేష్ గాంధీ, అదనపు కార్యక్రమ అదికారి కాలంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శులు శిరీష, కృష్ణకుమారి, మీనా కుమారి, ప్రశాంత్, సాంకేతిక సహాయకులు చంద్మాల్, సురేష్, క్షేత్ర సహాయకులు భద్రం, భద్రయ్య సరిత పాల్గొన్నారు.

## సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీసీ రోడ్లు పోయిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం అన్నారు. శుక్రవారం పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ పినపాక శాసనసభ్యులు వెంకటేశ్వర్లు ఇచ్చిన మాట ప్రకారమే మారుమూల ప్రాంతాలకు సైతం రహదారులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు. ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్లూరు కాంతారావు, కొప్పుల వర్మ, సాగర్, వీరస్వామి , నాగేశ్వరరావు, సైదులు , గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో బంద్ విజయవంతం

**-గ్రామీణ భారత్ బంద్ కు అఖిలపక్షాల పిలుపు...**
**- భద్రాచలంలో రోడ్డెక్కి ఆందోళనకు దిగిన అఖిలపక్ష నేతలు**
**- ఆర్ అండ్ బి రహదారిపై బైఠాయించి నినాదాలు చేసిన నేతలు....**
**-ప్రశాంతంగా ముగిసిన భారత్ బంద్...**
**-రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పతనం ఖాయం**

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతాంగ ,ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ కార్మిక సంఘాలు రైతు సంఘాలు అఖిలపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు సార్వత్రిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ భద్రాచలం పట్టణంలో విజయవంతంగా ముగిసింది. తెల్లవారుజాము నుండి అఖిలపక్ష పార్టీ నాయకులు బస్టాండ్ వద్దకు చేరుకుని బస్సులు వెళ్లకుండా అడ్డుకున్నారు. పట్టణంలో వ్యాపార సంస్థలు, హోటల్లు, పెట్రోల్ బంకులు, విద్యా సంస్థలు,చిరు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంధ్ పాటించి సహకరించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో జరిగిన సభలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, సిపిఐ భద్రాచలం నియోజకవర్గం నాయకులు రావులపల్లి రవికుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎస్కె అజీమ్, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు కెచ్చెల కల్పన లు మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ శక్తులకు, సంస్థలకు అనుకూల నిర్ణయాలు తీసుకుంటూ





కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలను కాలరాస్తూ 4 కోడ్ లు తీసుకువచ్చి కార్మిక హక్కులను నీరు కార్చే కుట్ర చేస్తుందని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని, విదేశాలలో మూలుగుతున్న నల్ల డబ్బు వెనక్కి తెచ్చి ప్రతి పేదవాని ఖాతాలో 12 లక్షల రూపాయలు వేస్తానని, రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేస్తానని హామీలు ఇచ్చిన నరేంద్ర మోడీ ఏ ఒక్క హామీలు నెరవేర్చలేదని విమర్శించారు.గతంలో రైతాంగానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఢిల్లీ వచ్చిన రైతులపై కేంద్ర ప్రభుత్వం నీటి పిరంగులు ప్రయోగించడం, భాస్వవాయువులు, రబ్బరు బుల్లెట్ల కాల్పులు చేయడం, రోడ్లపై మేకులు కొట్టి తీవ్ర నిర్బంధం ప్రయోగించి దేశద్రోహులు లాగ రైతులను రాజధానికి రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేకత నుండి బయటపడేందుకు అయోధ్య రామ మందిరం అంశాన్ని ముందుకు తీసుకు వచ్చిందని అన్నారు. మతాన్ని రాజ్యంలో ఛోప్పిస్తూ భారత లౌకికస్ఫూర్తిని దెబ్బతీసిందని అన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఫెడరల్ స్ఫూర్తికి విగాతం కలిగిస్తోందని అన్నారు. కేంద్ర బిజెపి భారత రాజ్యాంగాన్ని హేళన చేస్తుందన్నారు. పౌర హక్కులు మృగ్యమైపోయాయని విమర్శించారు. నరేంద్ర మోడీ పాలనను ప్రశ్నించిన వారిపై దేశద్రోహం కేసులు పెట్టి జైలుకు పంపుతూ తీవ్ర నిర్బంధాలు ప్రయోగిస్తూ ఫాసిస్టు తరహా పాలన సాగిస్తున్నారని అన్నారు. ఆదాని అంబానీ మొదలగు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న బిజెపికి నేడు జరిగిన భారత్ బంద్ కనువిప్పు కావాలని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పతనం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కే బ్రహ్మచారి సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, ఈ సంతోష్ కుమార్, ఎన్. నాగరాజు, కాంగ్రెస్ నాయకులు సరేల్ల నరేష్, బుడగం శ్రీనివాస్, అడబాల వెంకటేశ్వర్లు, తంబళ్ల వెంకటేశ్వరరావు, వరుణ్, చింతిరాల సుధీర్, ఎడారి ప్రదీప్, సింధా, సిపిఐ నాయకులు ఎస్ కే బి నాయుడు, మా రెడ్డి శివాజీ, ఏపూరి వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు, కొండబాబు భాస్కరరావు, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా నాయకులు శివకుమార్, ఐద్వా నాయకులు డి సీతాలక్ష్మి, ఎం లీలావతి, జీవనజ్యోతి, గిరిజన సంఘం నాయకులు కుంజా శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్, డివైఎఫ్ఐ నాయకులు డి సతీష్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సంద్ర భూపేంద్ర, దళిత సంక్షేమ సంఘం నాయకులు ముద్దా పిచ్చయ్య, మైనారిటీ నాయకులు మునాఫ్, షఫీ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సావిత్రి, ఇతర కార్మిక సంఘాల నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త భారత్ బంద్ విజయవంతం




బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)–కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు రద్దుచేయాలని కార్మిక హక్కులను కాపాడాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సార్వత్రిక బంద్ సమ్మె మండల కేంద్రంలో ప్రశాంతంగా సాగింది. ప్రజాసంఘాల నాయకులు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం రాస్తారోకో చేశారు. దీంతో బూర్గంపాడు, లక్ష్మీపురం, సారపాక, మోరంపల్లిబంజర నాలుగు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు స్తంభించాయి. పలువురు నాయకులు కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, బర్ల తిరుపతయ్య, బయ్యా రాము, రాయల వెంకటేశ్వర్లు, కందుకూరి నాగేశ్వరరావు, జక్కుల రాంబాబు, కృష్ణ, ఎస్కె. అబీద, మరియమ్మ, హుస్సేన్, ధర్మ, సూర్య, గోపోజీ దేవమణి, కాంతమ్మ, పుల్లమ్మ, పద్మ, రాజేశ్వరి, తిరుపతమ్మ, రత్నకుమారి, నాగమణి, భారతి, రాధ, యాకోబు, సురేష్ రాజు, దమయంతి, రోషమ్మ, సువాలి, ఆకుల పద్మ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం దేవస్థానం ఈవో బదిలీ నిలిపివేత



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి బదిలీ ఉత్తర్వులను రద్దుచేసితిరిగి భద్రాచలం దేవస్థానం ఈవో గానే పనిచేయాలని ఆదేశించారు. 4 రోజుల క్రితం భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవిని కీసర ఆర్డీవో గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలు పడ్డాయి. భద్రాచలం ఈవోగా రమాదేవి బాధ్యతలు నిర్వహిస్తున్నగత ఏడాది కాలంలో భద్రాద్రి దేవస్థానం లోని అన్ని విభాగాలను ప్రక్షాళన చేయడమే కాకుండా దేవస్థానం ఆదాయం భారీ ఎత్తున పెరగడంలో ఎంతో కీలకపాత్ర వహించారు. ఈ క్రమంలో ఈవోని యధాప్రకారం ఈవోగా కొనసాగించాలని రామ భక్తులు, భద్రాద్రి వాసులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల నుంచి వచ్చిన వినతులు ఒత్తిళ్ల క్రమంలో ఈవో బదిలీ ఉత్తర్వులు రద్దుచేసి భద్రాచలంలో యధావిధిగా తన స్థానంలో పనిచేయాలని ఈ మేరకు అధికారికంగా శుక్రవారం ఉత్తర్యులు జారీ చేశారు.

## అరెస్టు చేసిన న్యూడెమోక్రసీ రాష్ట్ర వెంటనే కోర్టులో హాజరు పర్చాలి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– అరెస్టు చేసిన న్యూడేమెక్రసి రాష్ట్ర కార్యదర్శి అశోక్ రాష్ట్ర నాయకులు గోపి తో పాటు మిగతా నాయకులను వెంటనే కోర్టు లో హజర్ పరచాలని కోరుతూ న్యూడేమెక్రసి రెండు వర్గాల మండల కార్యదర్శులు బాణోత్. ఊక్లా, కల్తీ. వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని శుక్రవారం కోరారు. టేకులపల్లిలో వారు మాట్లాడారు. 14 తేదీ సాయంత్రం ఖమ్మం నుండి వస్తున్న కామ్రేడ్స్ అశోక్, గోపన్నలను వారితో పాటు కామ్రేడ్స్ మదార్,సురేష్ లను కూడాపోలీసులు అరెస్ట్ చేశారని,వారిని ఇంతవరకు అరెస్టు చూపించలేదని, ఖమ్మం జిల్లా నాయకులుకామ్రేడ్ పుల్లన్నను 15వ తేదీ అర్ధరాత్రి మూడు గంటలకు పోలీసులు మిర్యాలపెంటలో ఆయన ఇంటివద్ద అదుపులోకి తీసుకున్నారని,గూడూరు మండలంలో జోగా రణధీర్ ను,బయ్యారం మండలం కొత్తగూడెంలో భాస్కర్ ను పోలీసులు అరెస్టు చేశారన్నారు. అశోక్ గోపన్నలను పోలీసులు అరెస్టు చేసి రెండు రోజులు గడుస్తున్నా ఇంతవరకు కోర్టు ముందు హాజరు పరచలేదని, వారికి ఎలాంటి హాని తలపెట్టకుండా వెంటనే కోర్టుకు హాజరు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భూక్య. హర్జ్య, నోముల. భానుచందర్, నెల్లూరి. నాగేశ్వరరావు,భూక్య. నర్సింగ్, రామస్వామి, కోటి లింగం, సజ్జన్ తదితరులు పాల్గొన్నారు.

## మానస వికాస్ స్కూల్ లో షీ టీమ్ అవగాహన సదస్సు



కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –పట్టణపరధిలోని ప్రగతి నగర్ లో గల మానస వికాస్ స్కూల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు షీ టీం వారి అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ శ్రీనివాస్, వారి బృందం యాంటీ హ్యూమన్ ట్రాఫీకిగ్ గురించి వివరించారు. షీ టీం ప్రాముఖ్యతను, ఆడపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయంలో డయల్ చేయాల్సిన ఫోన్ నంబర్లు ను తెలియచేసారు. ప్రతి ఒక్కరు సామాజిక మాధ్యమాల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి స్కూల్ కరెస్పాండంట్ గోగినేని కవిత మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి పోలీస్ వారి సూచనలు పాటించాలని అత్యవసర సమయంలో నంబర్లను ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కో కరెస్పాండంట్ భార్గవ్ కుమార్, ప్రిన్సిపల్ శ్రీవాణి, ఫర్జానా, రమాదేవి,దుర్గ,ఇందిర, గేసియ,అనూష, అపర్ణ,సౌమ్య, దేవిక, హుస్సేన్, సురేష్, సతీష్, శిరీష, రేష్మ,కవిత, ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక గ్రామీణ బంద్ విజయవంతం



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్)– దేశవ్యాప్త సార్వత్రిక గ్రామీణ బంద్ పిలుపులో భాగంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. అఖిలపక్షం నాయకులు ఉదయం నుంచి దుకాణాలను స్వచ్ఛందంగా మూయించారు. విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు పూర్తిగా మధ్యాహ్నం వరకు బంద్ పాటించాయి. బంద్ నేపథ్యంలో ఎక్కడికక్కడ లారీలు, బస్సులు, ఇతర వాహనాలు నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఎండగడుతూ చేపట్టిన బంద్ను మండలంలో విజయవంతంగా నిర్వహించారు. తొలుత సారపాకలో ప్రదర్శన నిర్వహించి కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ నినాదాలు చేశారు. అదేవిధంగా ఐటీసీ ఐటిసి పిఎస్ పి డి ఐఎన్ టి యు సి కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ యూనియన్ నాయకులు, కార్మికులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం నుంచి బత్తుల వెంకటేశ్వర్లు, సీపీఐ నుంచి మువ్వా వెంకటేశ్వరరావు(లడ్డా), కాంగ్రెస్ నుంచి దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు, ఎన్డీ, ప్రజాపంథా నుంచి నాయకులు, కార్మికులు, రైతులు, ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఐటీసీ కార్మిక సంఘాల మద్దతు

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)– ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల పిలుపు మేరకు జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు శుక్రవారం ఐటీసీ పీఎస్పీడీ గుర్తింపు సంఘం(టీఎస్టీయూసీ)తో పాటు అన్ని కార్మిక సంఘాలు మద్దతు పలికాయి. ఐటీసీ పీఎస్పీడీలో అన్ని షిఫ్టుల్లో కార్మికులకు నల్లబ్యాడ్జీలు పెడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రధానమంత్రికి రాసిన లెటర్పై సంతకాలు సేకరించారు. అనంతరం తహశీల్దార్ ముజాహిద్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్టీయూసీ గుర్తింపు సంఘంతో పాటు అన్ని కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# అయోధ్య బాల రాముని దర్శించుకోవడం అదృష్టం



**–బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్**

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– అయోధ్య బాల రాముని దర్శించుకోవడం ఎంతో అదృష్టమని బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి అయోధ్య బయలుదేరుతున్న రామ భక్తులను బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ కలుసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. రైల్వే అధికారులతో చర్చించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 500 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న అయోధ్య రామ మందిర నిర్మాణం ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో నిర్మితమై బాలరాముని ప్రాణ ప్రతిష్ట చేసిన అనంతరంఅయోధ్య బాలరాముని దర్శించుకునేందుకు కేంద్ర ప్రభుత్వము, భారతీయ రైల్వే, అయోధ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆస్తా పేరుతో స్పెషల్ ట్రైన్లు నడపడం చాలా సంతోషకరమని అన్నారు. రామ భక్తులు ట్రైన్ ఎక్కిన దగ్గర నుండి భోజనము, వసతి, అన్ని సౌకర్యాలను పూర్తిగా ట్రస్ట్ ఏర్పాటు చేసిందని తెలిపారు. మన జిల్లాకు స్పెషల్ ట్రైన్ ఏర్పాటు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలంచెర్వు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బైరి నిర్మల, చుంచుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, బిజెవై యం జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ, కొత్తగూడెం పట్టణ ప్రధాన కార్యదర్శి గొడుగు శ్రీధర్, పోడియం బాలరాజు పాల్గొన్నారు.



# కార్పోరేట్‌కు ఊడిగం చేస్తున్న బిజేపిని సాగనంపుదాం





**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న బీజెపి ప్రభత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజా, రైతు, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమాలను ఉదృతం చేసి కేంద్రానికి కంటిమీద కునుకులేకుండా చేస్తామని వామపక్ష, విపక్షాల నేతలు స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు రైతు వ్యతిరేక విధానాలు, మతతత్వ విధానాలను నిరసిస్తూ వామపక్షాలు, విపక్షాలు, రైతు సంఘాల శురవారం చేపట్టిన సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో విజయవంతమైంది. ప్రజా వ్యతిరేక చట్టాలకు నిరసనగా ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు, బ్యాంకులు, ఆర్టీసి, ప్రజా రవాణ, వ్యాపార, వాణిజ్య సంస్థలు మూతపడ్డాయి, ఉద్యోగులు, కార్మికులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. బంద్‌ను పురస్కరించుకొని సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్, న్యూ డిమోక్రసీ, ప్రజాపంథా, టిజెఎస్ పార్టీలు, అనుబంధ కార్మిక, రైతు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని ఓల్డ్ డిపో సెంటర్ నుంచి బస్టాండు సెంటరులో ఏర్పాటు చేసిని సభావేదిక వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండు సెంటరులో ఏర్పాటు చేసిన సభలో నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రజలకోసం కాకుండా కార్పోరేట్ సంస్థల కోసమే పనిచేస్తున్నారని, ప్రజాస్వామ్య హక్కులను ఖూని చేస్తూ చట్టసభల్లో ఉన్న మందబలంతో ప్రజా, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక నిర్ణయాలు, చట్టాలు చేస్తున్నారన్నారు. అదానీలు, అంబానీలు, ఆమెజాన్, వాల్‌మార్ట్ వంటి కార్పోరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే చట్టాలు చేస్తూ కార్మికులు, రైతులు, ప్రజల మెడకు ఉరిబిగించే చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. పాలకుల పన్నుల దాహం వల్ల వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్, నిత్యావసరాలు, ఎరువుల ధరలు పేద, మధ్యతరగతి వర్గాల నడ్డి విరుస్తున్నాయని, ఉత్పత్తిదారులైన కార్మికులను కూడా వదలకుండా వారు సాధించుకున్న హక్కులను, చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆక్స్ఫామ్ నివేదిక ప్రకారం దేశంలో 80 కోట్లమంది దారిద్ర్య రేఖ దిగువకు చేరడం కేంద్ర తీసుకుంటున్న నిర్ణయాలే కారణమన్నారు. ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ, కార్మికులు, ఉద్యోగులు, రైతులపై ముప్పేటదాడికి పాల్పడుతున్న మోడీకి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఉద్యోగులను, కార్మికులను రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శించారు. భరత్ బంద్ సందర్భంగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తలుపుతున్న అన్నదాతలపై మోడీ ప్రభుత్వ దమనకాండను ప్రతిఘటించాలని కోరారు. అంతకుముందు కొత్తగూడెం బాస్ డిపో ప్రధానద్వారం ఎదుట ధర్నా నిర్వహించి బస్సుల రాకపోకలను అడ్డుకున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు జలీల్ పాషా, ప్రజాపంథా జిల్లా నాయకులూ కెచ్చల రంగయ్య, న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, ఎల్ విశ్వనాథం, ముద్దా బిక్షం, బిఆర్ఎస్ నాయకులూ శంకర్ రెడ్డి సభలో మాట్లాడారు. నరాటి ప్రసాద్, వీరన్న, పి సతీష్ అధ్యక్షతన జరిగిన సభలో వివిధపార్టీలు, ప్రజా సంఘాల నాయకులు నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, గెద్దాడి నగేష్, కె రత్నకుమారి, ఏజే రమేష్, అన్నవరపు సత్యనారాయణ, మంద నర్సింహారావు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, గౌని నాగేశ్వర్ రావు, కంబాల కృష్ణ, వీరభద్రం, ఆదినారాయణ, బానోత్ రమేష్, మల్లికార్జున్, వై గొపాలరావు, జాటోత్ కృష్ణ, సంధ్య, లక్ష్మి, బాలరెడ్డి, అంతయ్య, గౌనె మని, విజయలక్ష్మి, వెంకటరమణ, బత్తుల సురేష్, గౌనె సురేష్, సర్వేశ్, రవి చౌదరి, కిలారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణుల రక్షణకు కృషి చేయాలి

**– డాక్టర్ గొల్ల భూపతి రావు.**



భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)– వణ్య ప్రాణుల రక్షణకు ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేయాలని నంది అవార్డు గ్రహీత ప్రముఖ సంఘ సేవకులు పర్యా వరణ ప్రేమికుడు డాక్టర్ గోళ్ల భూపతి రావు అన్నారు.భద్రాచల పట్టణం బ్రిడ్జి ప్రాంతంలో ఉన్న అభయాంజనేయ స్వామి పార్క్ లో ప్రముఖ పక్షి ప్రేమికులైన లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తుని నుండి తెప్పించిన వరి కంకు లను భద్రాచలం పట్టణ వాస్తవ్యులు కృష్ణ ,ఎల్, వెంకటేశ్వర్లు(ఎల్ వి) మరికొందరు కలిసి వరి ధాన్యం కంకులనుఆయనకు అందజేశారు. ఈ సదర్భంగా గ్రీన్ భద్రాద్రి గౌరవ అద్యక్షులు డా, గోళ్ల భూపతి రావు మాట్లాడుతూ, పర్యావరణానికి హని తలపెట్టని ఎన్నో పక్షి జాతులు అంతరించిపోతున్నయని, ఈ దశలో వాటిని కాపాడు కోవలసిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. రైతన్నలు పండించే ఎన్నో రకాల వ్యవసాయ పంటలను నాశనము చేయదానికి ఆవరించే పురుగులను తిని రైతుకు మేలు చేసే పక్షి జాతులను రక్షి%శీ%చాలని పేర్కొన్నారు.అలాగే పిచుకులను సంరక్షి%శీ% చాల్సి న బాధ్యత అందరూ తీసుకోవాలని పిసికల సంరక్షణకు ప్రతి వారు వారి ఇంటి ఆవరణలో వరికంకులు, దాహం తీర్చడానికి కావలసిన నీరు ఆహారం పక్షుల కు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ఎర్రం శెట్టి కృష్ణ, గ్రీన్ భద్రాద్రి మాజీ అధ్యక్షులు కృష్ణార్జున రావు, ట్రెజరర్ సుబ్రమణ్యం, పీఆర్ ఓ ఎల్.వెంకటేశ్వర్లు, (ఎల్ వి) తంగేటి కృష్ణ, శ్రీదేవి తదితరులు పాల్గోన్నారు.

# గ్రామీణ బంద్ విజయవంతం..




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన గ్రామీణ బంద్ విజయవంతమైంది. సిపిఐ (ఎం), సిపిఐ, న్యూడెమోక్రసీ, కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపి, సిఐటియు, యుటిఎఫ్, వివిధ కార్మిక సంఘాల మద్దతుతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ– ప్రైవేట్ పాఠశాలలు, బ్యాంకులు, దుకాణాలు, వ్యాపార సంస్థలు, మూతపడ్డాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రధాని మోదీ వల్లే రైతుల నష్టపోతున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# రథసప్తమి సూర్యుడికి ప్రత్యేక పూజలు





**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరాలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు మాఘమాస శుక్లపక్ష సప్తమి నాడు పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకునారు. మాఘ శుక్ర సప్తమి నుంచి సూర్య కిరణాలు తీవ్రత పెరగడం వల్ల వాతావరణ మార్పులు సంభవిస్తాయి. భక్తులు జిల్లేడు ఆకులతో స్నానం చేసి ఔషధ గుణాలు వాతావరణ మార్పుల వల్ల వచ్చే చర్మ వ్యాధులు అనారోగ్యాల నుంచి రక్షిస్తాయని నమ్మకం జిల్లేడు ఆకులు సూర్యుడికి ఎంత ప్రీతికరమైన వీటిని అర్క్ పత్రాలను కూడా అంటారు. అలాగే రథసప్తమి పవిత్రమైందని కాబట్టి సంక్రాంతి మూడు రోజులు గోమయంతో చేసిన గొబ్బెమ్మలపైన గోక్షరంతో చేసిన పరమాన్నం నవేద్యాన్ని తులసి చెట్టు దగ్గర ఉంచి సూర్యభగవాన్ నునికి సమర్పించారు. ఫలితంగా ఆయన సంతృప్తి చెందుతాడనిభక్తులు నమ్మకం రథసప్తమి శిశిర రుతువులో వస్తుందని శిశిర్యానికి ముందు హేమంత్ రుతువులు చలి తీవ్రత ఎక్కువ ఉంటుంది. ఈ రోజున భక్తులు ప్రతి ఒక్కరు తెల్లవారుజామునే మేల్కొని శిరస్సు భుజాలపై జిల్లేడు ఆకులు ఉంచుకొని సప్త సప్త మహాసప్త సప్త దీప వసుంధర సప్తర్క రమాధార సప్తమి శ్లోకాన్ని పటిస్తూ తన స్థానం చేశారు. రథసప్తమి రోజు సూర్యుని ఆరాధించారు. సంక్రాంతి తర్వాత వచ్చే మొదటి పండుగ ఇదే రథసప్తమి నాడు ముంగిట్లో రథం ముగ్గులు వేసి తీర్చిదిద్దారు ఉదయాన్నే మహిళలు ఇంటిలిపాది స్థానాలు చేసి సూర్యుని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు గాయత్రి జపం ఆదిత్య హృదయం సూర్యాష్టకం సూర్య సహస్రలాంటి స్తోత్రాన్ని పట్టించి పూజలు నిర్వహించారు సూర్యుని పూజించడం వల్ల జ్ఞానం సిద్ధిస్తుందని కృష్ణయ్య జురువేదం కూడా వివరిస్తుందని ఆదిత్య రూపంలో వాత పిత్త రోగాలని సర్వ శాస్త్ర బాధలు సుఖ ప్రసవాన్ని ఇస్తాయని కూడా పురాణాల ప్రకారం పూజించారు అనంతరం సూర్య నమస్కారాలు యోగాసను ప్రాణయామం మంత్రం చక్ర ధాన్యం చేసి సంపూర్ణ సాధన సూర్య నమస్కారాలకు బ్రహ్మ ముహూర్తము లేచి వేకుజాము నే ఫలితం ఉంటుందని మీరు నమ్మకం వైరా లోని అన్ని దేవాలయాల్లో భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు తెల్లవారుజాము నుండే భక్తులు దేవాలయాలకు చేరుకుని పూజలు నిర్వహించి ప్రసాదములు స్వీకరించారు.

## 19వ తారీఖున అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రతిష్ట



వైరాసూర్యమేజర్ న్యూస్: వైరా మండలం సోమవారం గ్రామంలో ఈనెల 19వ తారీఖున శ్రీ అభయాంజనేయ విజయ శతలమహా చక్ర బొడ్రాయి ముత్యాలంబ తత్ పరివార దేవత ప్రతిష్ట మహెూత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు చింత నిప్పు మురళీధర్ రావు కొల్లి వెంకటేశ్వరరావు కొల్లి హనుమంతరావు హరికృష్ణ మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు 60 సంవత్సరాల క్రితం నిర్మించిన దేవాలయాన్ని పునర్మినిస్తున్నామని గ్రామంలో ఉన్న రైతులందరూ కలిసి చందాల రూపంలో దాదాపు కోటి రూపాయలు వ్యయంతో దేవాలయాన్ని నిర్మిస్తున్నారు ఇట్టి దేవాలయ ప్రతిష్ట కార్యక్రమం త్రిశాధిక ప్రతిష్టాపన చార్య బ్రహ్మశ్రీ ఇంగువ రాజేశ్వరశర్మ సిద్ధాంతి ఆచార త్వమున వేద విధిని వారిచే ప్రతిష్టా కార్యక్రమం ఉంటుందని గ్రామ పురోహితులు గ్రామస్తులు సహాయ సహకారాలతో నిర్మిస్తున్నామని ఇట్టి కార్యక్రమంలో భక్తులు తమ శక్తి కొలది ధన ధాన్య వస్తు సేవా రూపేణ సహాయమందించి స్వామివారి కృప కటాక్షములకు పాత్రులు కాగలరని తెలిపారు అదేవిధంగా ప్రతిష్ట కార్యక్రమం రోజున 19 తారీకు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నప్రసాద కార్యక్రమం నారాయణ సేవ నిర్వహిస్తున్నామని కమిటీ వారు తెలిపారు కావున చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులుభక్తులందరూ అన్నప్రసాధి కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృప కటాక్షములకు పాత్రులు కాగలరని చేశారు.

## భోగ్ బండార్ పోస్టర్ ను ఆవిష్కరించిన తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం: ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న గిరిజనుల వేడుక భోగ్ బండార్ కు సంబంధించిన పోస్టర్ ను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. క్యాంప్ ఆఫీస్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 19న వేడుకలు నిర్వహించనుండడం హర్షణీయమని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా హాజరై సంబరాలను ప్రారంభిస్తారని తెలిపారు. అంతా విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై తోట నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన గోకినేపల్లి భగత్ సింగ్ యూత్

ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :-నేలకొండపల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన తోట నాగరాజు లో శుక్రవారం పీఎస్ఆర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై తోట నాగరాజు మాట్లాడుతూ మండలంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే మండలంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే దారులకు సమన్యాయం అందిస్తానని తెలిపారు సమస్యలు పరిష్కరిస్తూ శాంతి పద్ధతులను పర్యవేక్షించడానికి కృషి చేస్తానని అలాగే మండల మీడియా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని కోరారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాశం శ్రీనివాసరావు. గుంజులూరి నరేష్. గుంజులూరి తిరుపతిరావు. వెంకటేష్. శ్రీను తదుర్లు పాల్గొన్నారు.



## నిత్యవసర సరుకులు అందజేత



వైరాసూర్యమేజర్ న్యూస్: దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారికి వారి యొక్క అవసరాలకు అనుగుణంగా లయన్స్ క్లబ్ వైరా వివిధ రకాలైన సేవలు అందించడం లో ముందుంటుందని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. తాటిపూడి గ్రామం నందు ఎస్సీ కాలనీ లో నివాసముంటు ప్రైవేటు ఉద్యోగిగా జీవనం సాగిస్తున్న కాంపల్లి రాములుకు నెల రోజుల క్రితం పక్షవాతమునకు గురైన నాటినుండి ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో లయన్స్ క్లబ్ వైరా వారిని సంప్రదించగా వారికి అవసరమైన నిత్యవసర సరుకులను రథసప్తమి పండుగ పురస్కరించుకొని కొణతాలపల్లి వేణు. రజినీ ఆర్థిక సహకారంతో అందజేస్తూ ఆయన మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో మీల్స్ అండ్ విల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కట్ల సురేష్, తాడికొండ రాము, పెనుగొండ రిషి వర్ష, తాటిపూడి గ్రామస్తులు తాత నిర్మల, జవ్వాజి నగేష్, పిడియాల వినోద్, కాంపల్లి వెంకటేశ్వర్లు పాల్గొనినారు.

# రోడ్డెక్కిన ఆశాలు

### - మాకు న్యాయం చేయండి సారూ



**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (15) :** పట్టణంలో శుక్రవారం ఆశాలు రోడ్డెక్కి నిరసన తెలిపారు. దేశ వ్యాప్తంగా జరిగే ఈ నిరసన కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు . అనంతరం ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సమాధానం మీడియాతో,మాట్లాడుతూ,గత 18 సంవత్సరాలు నుండి మా అశాలతో వెట్టి చాకిరి చేపిస్తూ మాకు వచ్చే జీతాలు కూడా సరియైన సమయానికి అందించక మా కుటుంబాలలో నిరాసే మిగిలిందని ఆమె అన్నారు. అందులో భాగంగా, మాకు నెలసరి జీతం రూ,26000 లకు పెంచాలని, ఇన్సూరెన్స్, తప్పకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెంచాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ,సమాధానం, నిర్మల, జమలమ్మ, కామేశ్వరి,వెంకటనర్సమ్మ, ప్రేమారాని,యశోదా, పుష్ప,కమలమ్మ,రాఘవేంద్ర, కుమారి, కాటమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదానికి గురై గడ్డివాము దగ్ధం

**ఆరు ఎకరాల్లో కొనుగోలు చేసిన వరిగడ్డి ఆహుతి**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...పెనుబల్లి మండల కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో వరి గడ్డివాము దగ్ధమయింది. అంతిమయాత్రలో కాల్చిన అవాయ్ సువాయ్ గడ్డివాము పై పడడంతో ప్రమాదం చోటుచేసుకుంది. పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి గ్రామంలో వృద్ధురాలు మరణించడంతో అంతిమ యాత్రలో అవాయ్ సువాయ్ లు కాల్చడంతో అదే గ్రామానికి చెందిన గోదా చెన్నారావు అనే రైతు ఇంటి వెనుక భాగంలో ఉన్న గడ్డి వాముపై పడి మంట చెలరేగడంతో మరో గడ్డివాము కూడా అగ్నికి ఆహుతి అయ్యాయని స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు తెలియచేశారు. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో గమనించిన స్థానికులు అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం అందించడంతో నిమిషాల వ్యవధిలో అగ్నిమాపక సిబ్బంది, వివిం బంజర పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని ప్రక్కన ఉన్న గడ్డివాముకు మంటలు వ్యాపించకుండా మంటలను అదుపు చేశారు. ఆరు ఎకరాల్లోని వరిగడ్డిని కొనుగోలు చేశానని రెండు గడ్డివాములు పూర్తిగా అగ్నికి ఆహుతై బూడిద మిగిలిందని బాధిత రైతు, కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదంలో జరిగిన నష్టాన్ని పూరించాలని స్థానికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# భారత్ బంద్ కు మద్దతుగా ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలుధరించి పాఠశాల విధులకు హాజరు



**వైరా సూర్యమేజర్ న్యూస్:** సార్వత్రిక సమ్మె , గ్రామీణ భారత్ బంద్ కు మద్దతుగా మండల వ్యాప్తంగా సిరిపురం కె జి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ పాఠశాల వైరా, బాలికల ఉన్నత పాఠశాల వైరా, యు పి యస్ గోల్లెన్నపాడు , రెబ్బవరం, ఖనాపురం , గరికపాడు,పాఠశాలల్లో ఉపాధ్యాయులు శుక్రవారం రోజున నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. మధ్యాహ్న భోజన విరామ సమయాలలో ఆయా పాఠశాలల వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా నందు జరిగిన నిరసన ప్రదర్శనలో టీఎస్ యు టి యఫ్ మండల అధ్యక్షుడు బోగ్గుల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులపై నిర్బంధాన్ని ఆపాలని, తక్షణం వారితో చర్చలు జరిపి డిమాండ్స్ పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, పెట్రోల్ ,డీజిల్ ఉత్పత్తులను జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాలను నిలుపుదల చేయాలని, కార్మిక హక్కులను పరిరక్షించాలని, విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, విద్యుత్ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి శాస్త్రీయ విలువలతో కూడిన లౌకిక విద్యా విధానాన్ని అమలు చేయాలని ,ఆదాయ పన్ను స్లాబ్ లను సవరించాలని, పొదుపు మొత్తాలపై రాయితీ పరిమితిని పెంచాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి, టైం స్కేల్ మంజూరు చేయాలని, నూతన పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జి రామక్రిష్ణ, జిల్లా కార్యదర్శి సుధాకర్ ఉపాధ్యక్షులు సైదులు, అనితా దేవి కే సి వెంకటేశ్వర్లు, కోశాధికారి హనుమంతరావు, చంద్రశేఖర్, నరేష్ కుమార్, చైతన్య భారతి, క్రిష్ణా రావు, సర్వర్ బాబు, డి రామకృష్ణ, సరస్వతి, రామలక్ష్మి, రమాదేవి, సీతారామ రావు, రోజ్ మేరీ, సత్యవతి, సునీత, వాసు, మదు, ధనలక్ష్మి, అప్పమ్మ, తులసి తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె,గ్రామీణ భారత్ బంద్కు ఉపాధ్యాయుల మద్దతు

**సింగరేణి మండల టీఎస్ యుటిఎఫ్ సమ్మెకు మద్దతు**
**ప్రైవేటీకరణను,అమ్మకాలను**
**నిలుపుదల చేయాలని.. డిఎస్ నాగేశ్వరరావు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 16) భారత సార్వత్రిక సమ్మె,గ్రామీణ భారత్ బంద్ కు మద్దతుగా మండల వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయులు శుక్రవారం నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.మధ్యాహ్న భోజన విరామ సమయాలలో ఆయా పాఠశాలల వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల రెలకాయలపల్లిలో జరిగిన నిరసన ప్రదర్శనలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ... రైతులపై నిర్బంధాన్ని ఆపాలని,తక్షణం వారితో చర్చలు జరిపి డిమాండ్స్ పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ చట్టం చేయాలని,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,పెట్రోల్,డీజిల్ ఉత్పత్తులను జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను,అమ్మకాలను నిలుపుదల చేయాలని, కార్మిక హక్కులను పరిరక్షించాలని,విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని,విద్యుత్ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని,నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి శాస్త్రీయ విలువలతో కూడిన లౌకిక విద్యా విధానాన్ని అమలు చేయాలని,ఆదాయ పన్ను స్లాబ్ లను సవరించాలని,పొదుపు మొత్తాలపై రాయితీ పరిమితిని పెంచాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి,టైం స్కేల్ మంజూరు చేయాలని,నూతన పెన్షన్ విధానం రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కెవి.కృష్ణారావు,ప్రధాన కార్యదర్శి మంగీలాల్, నాగలక్ష్మి, సూర్య,యం. నాగేశ్వర రావు, రామోజీ,రాజేష్,ఈర్య వీరన్న, సక్రాం, మాన్ సింగ్, కాంతారావు, రాంబాబు, వెంకటేష్,తార,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి పతనం తప్పదు

### బంద్ విజయవంతం
### ప్రధాన రహదారిపై రాస్తారోకో



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త బంద్ లో భాగంగా ఏన్కూర్ లో బంద్ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ అనుసరిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాల వల్ల పేద ప్రజలు, సంఘటిత,అసంఘటిత కార్మికులు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కోల్పోయి రోడ్డు న పడుతున్నారన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు.రైతు వ్యతిరేక చట్టాలతో రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారు.రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా వ్యవసాయాన్ని కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించి,రైతుల పొలాల్లో రైతులను కూలీలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు అని విమర్శించారు.దేశంలో విద్యాప్రమానాలు దిగజార్చుతూ శాస్త్రీయ విద్యావిధానం కాకుండా మత విలువలతో కూడిన విద్యను తీసుకువస్తుందన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా దేశంలో నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందన్నారు.ఈ ప్రజా వ్యతిరేక విధానాలు విడనడకపోతే పెద్ద ఎత్తున గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు అమరనేని వీరభద్రం,ఏఐటీయూసీ జిల్లా నాయకులు మంకెన కృష్ణ,సీనియర్ నాయకులు మేడ భూసయ్య, బోగినబోయిన నాగేశ్వరరావు సీపీఎం మండల కార్యదర్శి దొంతిబోయిన నాగేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాణోత్ బాలాజీ,సీఐటీయూ నాయకులు రాయప్ప లెనిన్ సీపీఐ యంల్ ప్రజా పంథా, నాయకులు, శ్రీను,నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు

# నల్ల రిబ్బన్లు ధరించి పాఠశాల విధులకు హాజరు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సార్వత్రిక సమ్మె ,గ్రామీణ భారత్ బంద్ కు మద్దతుగా మండల వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. మధ్యాహ్న భోజన విరామ సమయాలలో ఆయాహపాఠశాలల వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేలకొండపల్లి నందు జరిగిన నిరసన ప్రదర్శనలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా బాధ్యులు అరవింద్హామాట్లాడుతూ రైతులపై నిర్బంధాన్ని ఆపాలని,తక్షణం వారితో చర్చలు జరిపి డిమాండ్స్ పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల బాధ్యులు గురవయ్య, నవాబ్ సాహెబ్, సత్యనారాయణ, శ్రీనివాస్రావు ,అజయ్ బాబు,హనుమంతరావు, పావని,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మోడీని ఓడించండి

### - మోడీ హాయాంలో దేశం కార్పొరేట్ శక్తులకు తాకట్టు
### - దండు ఆదినారాయణ



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** మోడీ హాయంలో దేశం కార్పొరేట్ శక్తులకు తాకట్టైందని,రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మోడీని ఓడించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు.శుక్రవారం జరిగిన భారత్ బంద్ సందర్భంగా రింగ్ సెంటర్ లో జరిగిన బహిరంగ సభలో దండు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చవుకగా కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు కుట్రలు చేస్తుందని, ఎల్.ఐ.సి, సింగరేణి, విమానయాన, రైల్వే, విశాఖ ఉక్కు లాంటి సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. దేశంలో 70 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలకు పాల్పడుతుందని విమర్శించారు. 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడ్ లుగా విభజించి దేశంలో కార్మిక వర్గం మెడపై కత్తి పెట్టిన మోడీని గద్దిదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చలగుళ్ళ నరసింహారావు, గాదే చెన్నకేశవరావు, ఉడతనేని అప్పారావు, ఐ శ్రీను, పింగళి సామేలు, సిపిఐ నాయకులు రామకృష్ణ ,యోబు, ఎం.ఎల్ పార్టీ నాయకులు గంట శ్రీనివాసరావు, శరత్, సర్వేశ్వరరావు ,రాజబాబు, వీరయ్య, లాల్ మొహమ్మద్, రహంతుల్లా, ప్రజా సంఘాల నాయకులు ఎస్కే యాకోబు, బొంతు రమేష్, ఆర్.టి.సి నాయకులు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి మహిళ కల నెరవేరిన వేళ

### పేద మహిళ శిరీష జీవితంలో వెలుగులు
### పిజిటీలో వరించిన హిందీ పండిట్ ఉద్యోగం.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపారు. ఉద్యోగ నియామకాల్లో పేదింటి మహిళ కల నిజమైంది. పెనుబల్లి మండలం సూరయ్య బంజర గ్రామానికి చెందిన కేశవపట్నం శిరీష అనే పేద మహిళకు సర్కారు కొలువు వరించింది. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గురుకుల ఉపాధ్యాయుల నియామక ఫలితాలలో శిరీష పిజిటి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించి హిందీ పండిట్ గా ఎంపికైయ్యారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నియామక పత్రాన్ని ఆమె అందుకున్నారు. పేద మహిళకు ప్రభుత్వ ఉద్యోగం వివరించడంతో స్నేహితులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు శిరీషకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి లక్ష్యాలను చేరుకోవడంలో విద్యను అందించడంలో తన వంతు బాధ్యతగా వ్యవహరిస్తానని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడంతోటే సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపారని సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# వైరా నియోజకవర్గ సమస్యలపై గళమెత్తిన వైరాఎమ్మెల్యే రాందాస్ నాయక్.

**వైరాసూర్యమేజర్ న్యూస్:**సీతారామ ప్రాజెక్ట్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువుల్లోకి నీటిని నింపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. -రిజర్వాయర్ సాగు నీటితో పాటుగా తాగునీటికి కూడా వినియోగిస్తున్నారు రిజర్వాయర్లు 18 అడుగులు మేర నీరు ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా కుడి ఎడమ కాలువలకు అవసరమైన గ్రైడ్వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రభుత్వం వైరా ప్రాంత రైతులను ఆదుకోవాలని విన్నవించారు. -కొణిజర్ల ఏన్కూరు మండలాల నుండి సాగర్ మేజర్ కాలువ ప్రవహిస్తుంది కానీ ఈ మండలాలకు సాగునీరు అందులో లేదు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ రెండు మండలాలకు సాగునీటిని అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు-నియోజకవర్గంలో అత్యధికంగా గిరిజన గ్రామాలు ఉన్నాయి గిరిజన గ్రామాలకు ప్రధానంగా



ఐటిడిఎ ద్వారా పోడు భూములకు పట్టాలు ఇచ్చిన రైతుల పంట పొలాల్లో బోర్లు వేసిబోర్లు , విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని -ఐటీడీ ద్వారా రుణాలు మంజూరు చేయాలని విన్నవించారు

-జూలూరుపాడు మండలంలో 18 ఏళ్ల క్రితం 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టారు కానీ సిబ్బందిని కూడా నియమించారు ఎటువంటి వైద్య సేవలు అందడం లేదు గిరిజన ప్రజలను దృష్టిలో ఉంచుకొని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు

-సింగరేణి పుట్టినిల్లుగా ఉన్న కారేపల్లి మండలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి, షాప్ నిధులు ద్వారా మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు

-వైరా నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడితే అటు అన్ని గిరిజన గ్రామాలకు వైద్య సేవలు అందుతాయని అంతేకాకుండా -నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల తో పాటుగా, ఇంటర్నేషనల్ పాఠశాల, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నిర్మించాలని సభ దృష్టికి తీసుకొని వచ్చారు.. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సభలో మాట్లాడిన ప్రతి అంశాన్ని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని మంత్రులు సమాధానమిచ్చారు.

# జిల్లాలో బంద్ ప్రశాంతం




**సూర్య ప్రతినిధి ఖమ్మం** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కార్పొరేట్, అనుకూల మతతత్వ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపిస్తూ వివిధ కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన దేశవ్యాప్త గ్రామీణ బంద్, కార్మికుల సమ్మె శుక్రవారం ఖమ్మం జిల్లాలో ప్రశాంతంగా జరిగింది జిల్లాలో అఖిలపక్ష రాజకీయపార్టీలు,జాయింట్ ప్లాట్ఫారమ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బందు నిర్వహించారు ఈ నిరసన ప్రారంభం మాత్రమే వచ్చే ఎన్నికల్లో నరేంద్ర మోడీని గద్దె దించడమే లక్ష్యంగా కార్మికులు, కర్షకులు, సామాన్య ప్రజలు సిద్ధంగా వుండాలని అఖిలపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. కార్మిక కర్షకులతో పాటు ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై తమ నిరసన తెలిపారు మధ్యాహ్నం భోజన విరామసమయంలో ఆందోళనలు చేపట్టారు.జిల్లాబందు,కార్మికుల సమ్మె కుమద్దతుగా ఖమ్మం పాత బస్టాండ్ వద్ద కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, గాదె లక్ష్మీనారాయణ,తుమ్మ విష్ణువర్ధన్,పుల్లయ్య, ఐ వెంకన్నల అధ్యక్షతన ఏర్పాటు చేసిన అఖిలపక్ష సభలో సిఐటియు జాతీయఉపాధ్యక్షులు యం.సాయిబాబు సిపిఎం రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు,సిపిఐ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొక్కా శేఖర్ గౌడ్,సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారానికొచ్చి10 సంవత్సరాలు పూర్తిఐనా రైతాంగ, కార్మికవర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదని అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారు.నేడు నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయాయి. నరేంద్రమోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయని 2023లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారు. 2019 - 2022 మధ్యకాలంలో 1శాతంగా ఉన్న బడా కార్పోరేట్ల వాస్తవ ఆదాయం 30 శాతం వృద్ధి చెందగా, పేదల వాస్తవ ఆదాయం 11 శాతం పడిపోయింది. ధరలను నియంత్రిస్తామని వాగ్ధానం చేసిన బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కనీవినీ ఎరుగని రీతిలో 30 నుండి 56 శాతం వరకు



పెరిగాయి. పెట్రోలు ఉత్పత్తులపై కేంద్రప్రభుత్వం పన్నుల వాటాను 243 శాతానికి పెంచింది. ఉద్యోగాలు అందుబాటులో లేనందున స్వయం ఉపాధిలో సరైన వేతనం లేని కార్మిక కుటుంబాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వరంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తున్నది. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థల్లో 100 శాతం వాటాలు తెగనమ్ముతున్నది. నేషనల్ మానిటైజేషన్ పైప్ (ఎన్ఎంపి) పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తున్నది. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నది. సింగరేణిలోని 4 బొగ్గు గనులను వేలం వేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నది. కార్మికులు, మధ్యతరగతి ప్రజల్లో అత్యధికులు పాలసీదార్లుగా వున్న ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు తెగబడిందని వారు పేర్కొన్నారు. 2014 స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరచెల్లిస్తామన్న హామీని బిజెపి ప్రభుత్వం నిలబట్టుకోలేదు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతుధర ఎసి2o50% ఉండేలా చట్టబద్ధత కల్పించాలని, కేరళ తరహా రుణవిమోచన చట్టం తీసుకురావాలని, అన్ని బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ చేయాలని, విద్యుత్ (సవరణ) చట్టం ద్వారా విద్యుత్ రంగ ప్రైవేటీకరణ నిలుపుదల



చేయాలని,3 రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సుదీర్ఘ కాలంగా సంయుక్త కిసాన్ మోర్చా చేస్తున్న డిమాండ్ను పట్టించుకోవడం లేదు.అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చింది. వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది. సమ్మె హక్కును కాలరాస్తున్నది. పిఎఫ్, ఇఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నది. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నది. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నది. కనీస వేతనం నెలకు రూ.26,000/-లు నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించటం లేదు. కోట్లాది మంది కార్మికులకు వర్తించే ఇపిఎస్ పెన్షన్ నెలకు రూ.10,000/- లకు పెంపు, సిపిఎసన్ను రద్దు చేసి, పాత పెన్షన్ (ఓపిఎస్) ను పునరుద్ధరణను వ్యతిరేకిస్తున్నది. కేంద్ర ప్రభుత్వోద్యోగులకు 8వ పే కమిషన్ ను నియమించకుండా జాప్యం చేస్తున్నదని వారు విమర్శించారు.నయా ఉదారవాద విధానాల వినాశకర ప్రభావం గురించి, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ యొక్క మత విభజన కుతంత్రాలను కార్మికవర్గంలో ఎండగట్టాలి. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు శ్రామిక ప్రజలను సమాయత్తం చేయాలి.అఖిలపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల, సంఘాల నాయకులు ఎర్రా శ్రీకాంత్,పోటు ప్రసాద్,జి రామయ్య,కళ్యాణం వెంకటేశ్వరరావు, సింగు నరసింహారావు, నరాల నరేష్,ఆవుల అశోక్,తోట రామాంజనేయులు,పాషా,పాల్వంచ కృష్ణ,లక్ష్మీనారాయణ,ఆవుల వెంకటేశ్వర్లు, సిహెచ్ విప్లవ్ కుమార్,గోవిందరావు, మెరుగు సత్యనారాయణ,ఎర్ర శ్రీనివాసరావు మహిళా సంఘాల నాయకులు శిరోమణి, బండి పద్మ, పోటు కళావతి,పి.రమ్య,శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కనులరా శ్రీ వేంకటేశ్వర కళ్యాణ వైభోగం

### శ్రీ వేంకటేశ్వర దేవాలయ ప్రథమ వార్షికోత్సవం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** అడవి మల్లెల గ్రామంలో ఏడుకొండలవాడా వెంకటరమణ గోవిందా గోవిందా అంటూ భక్తులు పులకించి పోయారు. శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అత్యంత వైభోగమేతంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం అడవి మల్లెల గ్రామంలో కొలువైయున్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బ్రహ్మశ్రీ ఊటుకూరి సూర్య భార్గవ్ శర్మ ఆధ్వర్యంలో మంగళ తోరణం, గణపతి పూజ, అభిషేకం, నీరాజనం మంత్రపుష్పం, స్మార్త ఆగమ శాస్త్రానుసారంగా రథసప్తమి శుభ ముహూర్తాన ఆది దంపతుల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని కనులారా తిలకించి పునీతులయ్యారు. అనంతరం భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయం సమయంలో అలివేలు మంగ పద్మావతి సమేతంగా స్వామి వారిని పల్లకిలో ఊరేగిస్తూ గ్రామోత్సవం జరిపారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో సామూహికంగా దంపతులు పీటల మీద కూర్చున్న కుంకుమ, పసుపు పూజలో మాజీ సర్పంచ్ మందడపు అశోక్ కుమార్ దంపతులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడిచేసి విచక్షణారహితంగా కొట్టిన ఘటనలో కేసు నమోదు

ఖమ్మం (సూర్య బ్యూరో)గురువారం రాత్రి ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ల గ్రామానికి చెందిన బాలుణ్ని అపహరించడానికి యత్నించాడంటూ తెలుగు భాష రాని ఓ గుర్తుతెలియని వ్యక్తిని విచక్షణా రహితంగా కొట్టిన ఘటనలో నిందితులపై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు ఖమ్మం. రూరల్ ఏసిపి భస్వారెడ్డి తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శివరామ్ సింగ్ అనే వ్యక్తి ముదిగొండ మండలం పండ్రిగుపల్లి గ్రామంలోని బివిఆర్ స్టోన్ క్లషర్ లో కూలి పనిచేస్తున్నాడని తెలిపారు. శివరామ్ షింగ్ గురువారం ఖమ్మం వెళ్లి తన పని ముగించుకున ఆటోలో గ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో ఆటో డ్రైవర్ పొరపాటున అతన్ని గుదిమళ్ల గ్రామంలో వదిలేసి వెళ్లాడని తెలిపారు. చిరునామా తెలియనీ శివరామింగ్ అతనీ బాషా హిందిలో ఒక వ్యక్తిని అడ్రస్ అడిగాడు. అక్కడ వున్న గ్రామస్తుడికి అతని బాష అర్థం కాలేదు. వెంటనే అనుమానంతో దొంగ దొంగ అని అరిచాడు. అరుపుల శబ్దాలు విన్న గ్రామస్తులు శివరాం సింగ్ ను అడ్డుకొని విచక్షణారహితంగా కర్రలతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు. సమాచారం తెలుసుకున్న ఖమ్మం రూరల్ పోలీసులు గుదిమళ్ల గ్రామానికి చేరుకొని గాయలైన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారని తెలిపారు.ఈ ఘటనలో ముందుగా పోలీ సులకు సమాచారం ఇవ్వకుండా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని అనూమనంలో గుర్తుతెలియని వ్యక్తిని అపస్మారక స్థితికి చేరుకొనేలా విచక్షణా రహితంగా కొట్టిన దోమల వెంకటేష్, మరి కొందరి పై క్రైమ్ నెం. 87/2024 యు/సెక్షన్ 294(బి), 323,324,341, 506 ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. విచారణ కొనసాగుతుందని, త్వరలో వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తామని తెలిపారు.అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే, డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అంతేకాని చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోని అనుమానాస్పద వ్యక్తులపై భౌతిక దాడులు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిన్న పిల్లల కిడ్నాప్ ముఠా అంటూ వస్తున్న పుకార్లు, వందంతులు నమ్మవద్దని తెలి పారు. అసత్య ప్రచారాలను సామజిక మాధ్యమాలలో వ్యాప్తి చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. కిడ్నాప్ అనే వార్త పుకార్లు మాత్రమేనని ,ఎలాంటి కిడ్నాప్ ముఠా ఆనవాళ్లు లేవని స్పష్టం చేశారు.

## బదిలిపై వెళ్తున్న( సింగరేణి మండల)కారేపల్లి ఎస్సైకు సన్మానం

### ఎస్సై సేవలను కొనియాడిన నాయకులు



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 16) మండలంలో కారేపల్లి ఎస్సైగా అందరి మన్నలను అందుకున్న పుష్పాల రామారావు బదిలిపై వెళ్తున్న సందర్భంగా వివిధా పార్టీలు, ప్రజాసంఘాలు శుక్రవారం సన్మానం చేశారు. బాధ్యతలు చేపట్టి ఏడాదిన్నర కాలంలో కారేపల్లి మండలంలో ఫ్రెండ్లీ పోలీసింగ్, సేవా కార్యక్రమాలతో అన్ని వర్గాల ప్రజలలో భరోసాకల్పించి తనద్కైనా ముద్ర వేశారు. ఎస్సై పుష్పాల రామారావు బదిలిపై వెళ్తున్న సమయంలో ఎస్సై చేసిన సేవలను గుర్తుచేస్తూ నాయకులు సన్మానించారు. సన్మానించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీటీసీ జడల వసంత, బీఆర్ఎస్ నాయకులు జడల వెంకటేశ్వర్లు, బానోత్ కుమార్, ఎస్కె.గౌసుద్దీన్డొంకెన రవీందర్, తాతా వెంకటేశ్వర్లు, ఆదెర్ల రాములు, కొనకండ్ల శ్రీకాంత్, ఖలీలుల్లాఖాన్, రాంకిషోర్, తుడుందెబ్బనాయకులు పొదెం రామ్మూర్తి, బొర్ర స్వామి, పులసం భద్ర,తాటి పాపారావు సోది కోటేశ్వరరావు, మూతి కోటేశ్వరరావు, పొడుగు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్







సూర్య బ్యూరో/కల్లూరు మేజర్ న్యూస్ ఫిబ్రవరి (16) ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్పష్టం చేశారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , జిల్లాలో శాంతి భద్రతలు చాలా ముఖ్యమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెట్టాలని ,సూచించారు.సామజిక మాధ్యమాలలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలపై , గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని, కోరారు . సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ,తెలిపారు. అలాగే డ్రగ్స్ను నియంత్రించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు ముమ్మరం చేయాలని, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు.కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాలన్నారు.కార్యక్రమంలో కల్లూరు ఏసీపీ రఘు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి పి గౌతమ్.**







ఖమ్మం సూర్య బ్యూరో..ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి సందర్శించి, రాబోయే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూంలు, రిషిప్షన్ కేంద్ర ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలనలు చేశారు. భద్రతా, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎండాకాలం దృష్ట్యా విద్యుత్ ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వాడిన ఫెన్సింగ్ ను తిరిగి ఉపయోగించాలన్నారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లు, పోస్టల్ బ్యాలెట్ లకు గదులు సిద్ధం చేయాలన్నారు. 25 అగ్నిమాపక పరికరాలు ఇప్పటికి ఇక్కడే ఉన్నట్లు, అదనంగా కావాల్సిన వాటిఏర్పాటు, స్ట్రాంగ్ రూమ్ లకు అలారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రిషిప్షన్ కేంద్రాల బాధ్యుల ఉత్తర్వులు సిద్ధం చేయాలన్నారు. పోలింగ్, రిషిప్షన్ కి వేరు వేరు సిబ్బందిని నియమించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్ కేంద్రాల సిబ్బందికి తగు శిక్షణా ఏర్పాటు చేయాలన్నారు. ఎంపిడివో లను తమ తమ మండల పరిధిలో ఎన్నికల సంబంధ అన్ని ఏర్పాట్లపై బాధ్యత పెట్టాలన్నారు. ఈసారి కేంద్రీకృత రిషిప్షన్ కేంద్రం వుండనునట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సంబంధ భత్యం ముందుగానే అందజేయాలన్నారు. పెద్ద సమూహాన్ని హ్యాండిల్ చేసే టాస్క్ జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఇవిఎం ల రవాణా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కమీషనింగ్ సందర్భంగా, స్ట్రాంగ్ రూంకి తరలింపు సందర్భంగా కారిడార్ రూఫ్ వుండేలా చూడాలని, రిషిప్షన్ కేంద్రం లో రెయిన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఒకే భవనంలో 7 సెగ్మెంట్లకు సంబంధించి కౌంటింగ్ జరగనున్నందున, ఏ సెగ్మెంట్ కు సంబంధించిన ఇవిఎం లు ఆ సెగ్మెంట్ కు వెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇవిఎం తరలింపు సిబ్బందికి సెగ్మెంట్ ల వారిగా కలర్ కోడ్ తో టీ షర్టులు ఇవ్వాలని, సెగ్మెంట్ల పేరు వాటిపై ప్రింట్ చేయించాలని అన్నారు. సెగ్మెంట్లకు సంబంధించి, నామ సూచికలు, బ్యానర్లు, స్టిక్కర్లు, రూట్ మ్యాప్ లు తదితర అన్నిటిపై ఆయా సెగ్మెంట్ కి కేటాయించిన రంగునే వాడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏ సెగ్మెంట్ కి వెళ్లే వారిని ఆ సెగ్మెంట్ కి వెళ్లేలా ప్రవేశం దగ్గర బాధ్యత గల అధికారిని ఉంచి, మార్గదర్శనం చేసేలా చూడాలన్నారు. పోలైన ఇవిఎం, బ్యాలెట్ లు సీఆర్పీఎఫ్ రక్షణతోనే తరలించాలన్నారు. సెక్టార్ అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. శిక్షణా కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. శిక్షణ కు సంబంధించి పిపిటి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీటీవీ కెమెరా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా, సెగ్మెంట్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి, ఎన్నికల సరళిని నిరంతరం పరిశీలిస్తూ, సమస్యలు%ఎ% వెంటనే పరిష్కరించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్ టి, సెక్టార్ అధికారుల నియామకం చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది డాటా నమోదు చేయాలన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, పార్కింగ్ ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, ప్రవేశం, నిష్క్రమణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇవిఎం ల రవాణా సందర్భంలో భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. రిషిప్షన్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు చర్యలు చేయాలని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, రాంబాబు, ఖమ్మం, కల్లూరు, కొత్తగూడెం ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, మధు, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా అగ్నిమాపక అధికారి జయ ప్రకాష్, రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ కమిషనర్ ను కలిసిన ఖమ్మం నూతన ఏసీపి

**సూర్య ప్రతినిధి ఖమ్మం** ఖమ్మం టౌన్ ఏసీపీగా నియమితులైన ఎస్వి రమణమూర్తి శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు

## జఫర్ బావిని పరిశీలించిన తుమ్మల యుగంధర్





**ఖమ్మం సూర్య బ్యూరో ఫిబ్రవరి 16 :**
రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ శుక్రవారం 38 వ డివిజన్ లోని ఖిల్లాలో గల జఫర్ బావిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు నాలుగు వందల సంవత్సరాల క్రితం కాకతీయుల కాలంలో నిర్మించిన ఖిలాను సందర్శించడం తనకి ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించు కోవడంతోపాటు అభివృద్ధి పర్చు కోవడం మన అందరి బాధ్యత అన్నారు. ఖిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో ఖిల్లాను మంచి పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధికారులతో చర్చించి, ఇప్పటికే ఒక ప్రణాళికను సిద్ధం చేశారని తెలిపారు. జఫర్ బావి అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని , అదేవిధంగా వేగంగా నిర్మాణ పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మిక్కిలిని నరేంద్ర , మహమ్మద్ అశ్రిఫ్,ఎండి .ఖాదర్ బాబా ,సేవాదళ్ గౌస్ ముఖిమ్ ,సర్దార్ తదితలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్.



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను శుక్రవారం అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. ఏన్కూర్, గార్ల ఒడ్డు, పోలింగ్ బూత్ లను పరిశీలించి ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులులేకుండా చూడాలని, పుట్టిన తేదీతో పాటు వివరాలు సక్రమంగా ఉన్నాయా? లేవా! అని బి ఎల్ ఓ లు పరిశీలించాలని అన్నారు. ఓటర్ల జాబితాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి మండలంలో గ్రామీణ బంద్ జయప్రదం







**తెరుచుకోని విద్యా సంస్థలు, దుకాణాలు, బ్యాంకులు, కార్యాలయాలు**

**మోడీ నియంతృత్వాన్ని ప్రతిఘటించాలి - వామపక్షలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలకు నిరసనగా చేపట్టిన గ్రామీణ భారత్ బంద్ పెనుబల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసింది. బందుకు మద్దతుగా మండల కేంద్రంలోని విద్యాసంస్థలు, వ్యాపార దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు మూసి పాటించారు. వామపక్ష పార్టీలైన సీపీఐ, సీ.పీ.ఐ(ఎం), సీపీఐ(ఎం.ఎల్.) ప్రజాపంథా, కాంగ్రెస్, టీడీపీ, సీఐటీయూ, ఎఐటీయూసీ, ఐఎఫ్టీయూ, అంగనవాడీ, మధ్యాహ్న భోజన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్యకర్తలు సమ్మెలో పాల్గొన్నారు. మోడీ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెనుబల్లి, వీఎం బంజర్ సెంటర్ లో బారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రింగ్ సెంటర్లో గాయం తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో అఖిలపక్ష నాయకులు చలమాల విఠల్ రావు, కొమ్మినేని సుధాకర్, చీకటి చిన్న నరసింహారావు, పొట్లపల్లి వెంకటేశ్వర రావు, బీరెల్లి లాజర్, కాటినేని శ్రీనివాసరావు లు మాట్లాడుతూ..వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న పంజాబ్, హర్యానా రైతులపై కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన హింసకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. మోడీ నియంతృత్వ పోకడలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. పదేళ్ల పాలనలో కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ వర్గాలకు సహకరించే విధంగా లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చారన్నారు. దేశంలో ఒకే పార్టీ, ఒకే మతం ఒకే భాషను స్థిరీకరించుకునేందుకు మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. మరోసారి బీజేపీ, ఆర్.ఎస్.ఎస్. ప్రభుత్వం అధికారంలోకి వస్తే లౌకిక రాజ్యాంగాన్ని మనువాద రాజ్యాంగంగా మారుస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకిక పార్టీల ఉనికి లేకుండా చేయాలని చూస్తున్నారన్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, పంది వెంకటేశ్వరరావు, మేకతొట్టి కాంతయ్య, అలుగోజి చిన్న స్వామి, వంకాయలపాటి కృష్ణవేణి, మిట్టపల్లి కిరణ్ , అన్నపురెడ్డి శ్రీనివాస్, చాలమాల రాజ్ కుమార్, వంగా నిరంజన్ గౌడ్, పిల్లి నవ జీవన్, సీఐటీయూ నాయకులు బాబు, తాండ్ర రాజేశ్వరరావు, పద్మరాజ కుమారి, భూక్య ధన లక్ష్మి, కళావతి, రాధ, నల్లమల అరుణ ప్రతాప్, కండే సత్యం, మిట్టపల్లి నాగమణి, చిరంజీవి, ఎస్ ఎఫ్.ఐ. నాయకులు బెజవాడ సాయి శేషు, ఐఎఫ్టీయూ నాయకులు కే.పుల్లారావు, సీతయ్య, మాచిబోయిన వెంకట నరసయ్య, కట్ల ప్రసాద్, తాటి దేవేందర్, కూనుపుల రమేష్, సీపీఐ నాయకులు పొదిల భాస్కర్, కారం రాములు, మడకం రమేష్, పద్దం సీతారాములు పాల్గొన్నారు.

# అఖిలపక్ష బంద్ విజయవంతం




**- కలిసి నడిచిన అఖిలపక్ష నాయకులు**

**- సహకరించిన వ్యాపారులు**

**- అవాంచనీయ సంఘటనలు జరగకుండా గస్తీ నిర్వహించిన పోలీసులు**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** బి.జే.పి ప్రభుత్వ కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించాలని, మోడీ ప్రభుత్వం వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిద్దామంటూ అఖిలపక్ష పార్టీల పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా శుక్రవారం జరిగిన కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ పట్టణంలో విజయవంతమైంది. కాకర్లపల్లి రోడ్డు ,పాత సెంటర్, కల్పతర్ రోడ్ ,బాలాజీ థియేటర్ మీదుగా రింగ్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం రింగ్ సెంటర్ లో మానవహారం నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందని, వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% వాటాలు తెగ నమ్ముతుందని విమర్శించారు. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక




చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని మండిపడ్డారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బి.జే.పి ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ (ఎంఎల్ ), ( ప్రజాపంథా ) జిల్లా నాయకులు గంటా శ్రీనివాసరావు, సి.పి.ఎం పార్టీ రాష్ట్ర నాయకురాలు మాచర్ల భారతి, సిపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ , కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, కార్మిక సంఘ నేతలు అమర్లపూడి శరత్,నిమ్మటూరి రామకృష్ణ, కె. సర్వేశ్వరరావు,సిపిఐ నాయకులు యోబు ,కత్తి శ్రీను, ఐ. శ్రీనివాసరావు, బసవయ్య, రవి, లక్ష్మి ,వెంకటలక్ష్మి, జయమ్మ, భవాని ,సిపిఎం జిల్లా నాయకులు మోరంపూడి పాండు, జాజిరి శ్రీను, రాజబాబు, రామేశ్వరి రజిని షకీలా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోకినేపల్లి లలిత, సిపిఐ( ఎమ్ ఎల్ )మాస్ లైన్ (ప్రజా పంథా ) మండల కార్యదర్శితాటి రాజు, అలివేలు, దుంపరాగవులు, వెంకట నరసమ్మ పాల్గొన్నారు.

# బోనకల్ లో గ్రామీణ బంద్ ప్రశాంతం

**తెరుచుకోని విద్యా సంస్థలు, దుకాణాలు, హొటళ్ళు**

**బిజెపి ప్రభుత్వ నియంతృత్వాన్ని ప్రతిఘటించాలి - వామపక్షాలు**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ చేపట్టిన గ్రామీణ భారత్ బంద్ శుక్రవారం బోనకల్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. బంద్ కు మద్దతుగా మండల కేంద్రంలోని విద్యాసంస్థలు, వ్యాపార దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులను ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు మూసివేయించారు .అఖిల పక్ష పార్టీలైన సీపీఐ, సీ.పీ.ఐ(ఎం), సీపీఐ(ఎం.ఎల్.) కాంగ్రెస్, సీఐటీయూ, ఎఐటీయూసీ, అంగనవాడీ, ఆశా కార్మిక, సంఘాల ఆధ్వర్యంలో కార్యకర్తలు సమ్మెలో పాల్గొన్నారు. దేశ ప్రధాని మోడీ అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఖమ్మం వెళ్ళే ఆర్వోబి బస్టాండ్ సెంటర్ లో బస్సులతో పాటు పలు వాహనాలను నిలిపారు . అఖిల పక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు సమ్మె, బంద్ లో భాగంగా ప్రధాన రహదారిలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర, చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న పంజాబ్, హర్యానా రైతులపై కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన హింసకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. మోడీ నియంతృత్వ పోకడలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. పదేళ్ల పాలనలో కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ వర్గాలకు సహకరించే విధంగా లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చారన్నారు. దేశంలో ఒకే పార్టీ, ఒకే మతం ఒకే భాషను స్థిరీకరించుకునేందుకు మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. మరోసారి బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే లౌకిక రాజ్యాంగాన్ని మనువాద రాజ్యాంగంగా మారుస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకిక పార్టీల ఉనికి లేకుండా చేయాలని చూస్తున్నారన్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చింతల చెర్వు కోటేశ్వరరావు, వామ పక్ష పార్టీ కార్యదర్శులు దొండపాటి నాగేశ్వరరావు, యంగల ఆనందరావు, గిరి, కార్మిక సంఘాల నాయకులు తన్నీరు సురేష్, తెల్లాకుల శ్రీనివాసరావు, బోయినపల్లి వీరబాబు బంధం శ్రీను, బండి శ్రీను, పల్లిపాటి తిరుపతిరావు, గఫూర్,రావుట్ల వెంకటా చారి, అకెన పవన్, స్థానిక అటో యూనియన్ నాయకులు, అంగన్ వాడీ, ఆశాలు, ఎఎంసీ సెక్యూరిటీ గార్డ్స్ సంఘం, పంచాయితీ కార్మిక సంఘం గ్రామీణ భారత్ బంద్ లో పాల్గొన్నారు.



# భార్యాభర్తలిద్దరికీ ఒకేసారి ఒకే ఉద్యోగాలు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం రూరల్ మండల పరిధిలోని పోలేపల్లి పంచాయతీలో గల రాజీవ్ గృహకల్పలో నివాసం ఉంటున్న భార్యాభర్తలు కందుల అప్పారావు, కందుల కల్పన మంగళవారం విడుదల చేసిన గురుకుల బోర్డు ఫలితాల్లో ఒకేసారి ఒకే ఉద్యోగాలను సాధించారు. వీరి సొంత ఊరు తల్లాడ మండలం, గోపాలరావుపేట గ్రామం కాగా గత 12 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప లో కిరాయికి ఉంటున్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులుగా పని చేస్తూ తమ ఇద్దరు కుమారులను పోషించుకుంటూ కష్టపడి చదువుకున్నారు. భార్యకు బీసీ వెల్ఫేర్, భర్తకు ట్రైబల్ వెల్ఫేర్ లో అది కూడా ఫిజికల్ డైరెక్టర్లుగా ఒకే సెక్షన్ ఉద్యోగాలు లభించాయి. ఇందుకు సంబంధించిన జాబ్ ఆర్డర్ ఉత్తర్వులను హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో ఒకే వేదికపై ఒకేసారి అందుకున్నారు. ఉద్యోగాలు లభించడం పట్ల భార్యాభర్తలు, కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వీరికీ బంధువులు, కాలనీవాసులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

# మధిరలో బంద్ ప్రశాంతం

**తెరుచుకోని విద్యా సంస్థలు, దుకాణాలు, బ్యాంకులు, కార్యాలయాలు**



**మధిర సూర్య మేజర్ న్యూస్ :** కేంద్రం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాల్ని నిరసిస్తూ శుక్రవారం మధిరలో గ్రామీణ భారత్ బంద్ కు సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్ ప్రశాంతంగా ముగిసింది. బందుకు మద్దతుగా మండల కేంద్రంలోని విద్యాసంస్థలు, వ్యాపార దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు మూసివేశారు. వామపక్ష పార్టీలైన సీపీఐ, సీ.పీ.ఐ(ఎం), కాంగ్రెస్, సీఐటీయూ, ఎఐటీయూసీ, అంగనవాడీ, మధ్యాహ్న భోజన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్యకర్తలు సమ్మెలో పాల్గొన్నారు. మోడీ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రహదారి కూడళ్ళలో బారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు సాధారణ పేద ప్రజలుతీవ్ర ఇబ్బందులుపడుతున్నారని తెలియజేశారు. మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కార్మికుల హక్కులను కాలరాస్తుందని. రైతులకు ఇచ్చిన హామీ మేరకు పంటలకు గిట్టుబాటు ధర చట్టం, రైతు రుణమాఫీ అమలు కోసఉద్యమిస్తున్న రైతులపై కక్షగట్టి రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులపై లాఠీ చార్జ్ టి ఆర్ గ్యాస్ కౌశిక్ పొగ బాంబుల ప్రయోగం చేస్తూ తీవ్రంగా అణిచివేసే కుట్ర జరుగుతుందని అన్నారు. నిత్యవసర వస్తువుల





ధరలను తగ్గించాలని, ఆహార పదార్థాలపై, మనుషులు వాడే మందులపై జీఎస్టీని తొలగించాలని, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని. డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఈ బందుకు ప్రజల నుంచి సంపూర్ణమైన మద్దతు లభిస్తుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మందా సైదులు సిఐటియు నాయకులు పడకంటి మురళి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తేలపోలు రాధాకృష్ణ మరియు లారీ డ్రైవర్ యూనియన్ నాయుకులు వాడపల్లి నాగరాజు, విష్ణు, కోటేశ్వరావు సయ్యద్ పాషా కాంగ్రెస్ పార్టీ మధిర మండల అధ్యక్షులు సురూమ్ శెట్టి కిషోర్ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ కోన ధని కుమార్ మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రంగా హనుమంతరావు పట్టణ కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్ చల్లా శ్రీనివాసరెడ్డి ఆదిమూలం శ్రీనివాసరావు కర్నాటి రామారావు బుల్లెద్దు రాజేందర్ నిడమనూరు వంశీ, సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్ మండలంలో.. విజయవంతమైన బంద్

**వరంగల్ క్రాస్ రోడ్డులో బందును పర్యవేక్షించిన సిపి సునీల్ దత్**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలంలో జాయింట్ ప్లాట్ఫామ్ ట్రేడ్ యూనియన్లు ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం నిర్వహించిన భారత్ బంద్ విజయవంతం అయ్యింది. వరంగల్ క్రాస్ రోడ్ లోని ఖమ్మం సూర్యాపేట రహదారిపై సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎమ్మెల్ ప్రజాపందా) వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బంద్ ను ప్రశాంతంగా నిర్వహించారు. అదేవిధంగా నాయుడుపేట ఎంవి, పాలెం ,కాచిరాజు గూడెం తదితర ప్రాంతాలలో బంద్ చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏసిపి బసవ రెడ్డి, సిఐ రాజిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఇది ఇలా ఉండగా వరంగల్ క్రాస్ రోడ్ లో జరుగుతున్న బందును సిపి సునీల్ దత్ పర్యవేక్షించారు. పొన్నెకల్లు గ్రామంలోని శ్రీ చైతన్య కళాశాలలో ఎన్నికల కౌంటింగ్ సమావేశాన్ని ముగించుకొని వస్తూ మార్గం మధ్యలో ఇక్కడ ఆగారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మికుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. కార్మిక ,కర్షకుల కోసం ప్రాణాల త్యాగం చేసి సాధించుకున్న హక్కులను కాలరాయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. ఈ పోకడలకు అడ్డుకట్ట వేయాలంటే ఓటు ద్వారా ప్రజలు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , నాయకులు అజ్మీర రామ్మూర్తి ,ఎడ్లపల్లి శంకరయ్య ,చెరుకుపల్లి భాస్కర్, ఏలూరి భాస్కర్, మామిడి శంకరయ్య, వెంపటి సురేందర్ రామిడి రమేష్, దండి రంగారావు, వెంపటి రాము, యువజన సంఘం నాయకులు శ్రీనాథ్ రెడ్డి, సిపిఎం నాయకులు నంద్ర ప్రసాద్, ఊరడి సుదర్శన్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ ప్రజా పందా నాయకులు బందెల వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్పొరేట్ - మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం



**రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలి**
**-అఖిలపక్ష నాయకులు బొంతు రాంబాబు, యర్రా బాబు, కంకణాల అర్జున్ రావు**

**వైరాసూర్యమేజర్ న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ వైరా మండలంలో విజయవంతంగా నిర్వహించారు. శుక్రవారం అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాలు ఆద్వర్యంలో వైరా నియోజకవర్గం కేంద్రంలో బైకులు, ఆటోలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్
సభ్యులు ఎర్రా బాబు, సిపిఐఎంఎల్ (ప్రజాపంథా) జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల అర్జున్ రావు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పించాలని, విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లు నిలిపివేయాలని, కార్మిక హక్కుల హరించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, పిఎఫ్, ఇఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేసే విధానాలకు స్వస్తి పలకాలని, ప్రజా సంపద, సహజ వనరులను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టకుండా ప్రజలు కేంద్ర ప్రభుత్వం విధానాలను ప్రతిఘటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ, రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్ , తోట నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యామల గోపాలరావు, ఐఎన్.టియుసి నాయకులు గారపాటి అశోక్, ఐఎఫ్.టియు నాయకులు యలదండి బాబు, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిఐటియు వైరా పట్టణ, రూరల్ కన్వీనర్లు అనుమోలు రామారావు, బాజోజి రమణ, మిషన్ భగీరథ కార్మిక యూనియన్ జిల్లా కార్యదర్శి పాపగంటి రాంబాబు, రిక్షా యూనియన్ నాయకులు నూకల వెంకటేశ్వరరావు, బాట్లింగ్ యూనియన్ నాయకులు మల్లు పట్టయ్య, రవి, ప్రజా సంఘాల నాయకులు షేక్.జమాల్ సాహెబ్, మల్లెంపాటి రామారావు, గుడిమేట్ల రజిత, మచ్చా మణి, పైడిపల్లి సాంబశివరావు, గుమ్మా నరసింహారావు, మాడపాటి మల్లికార్జునరావు, సంక్రాంతి నర్సయ్య, గుడిమెట్ల మోహన్ రావు, పారుపల్లి కృష్ణారావు, మల్లేంపాటి ప్రసాదరావు, విద్యార్థి, యువజన సంఘం నాయకులు కోట ప్రేమ్ కుమార్, షేక్ నాగుల్ పాషా, సంక్రాంతి పురుషోత్తం, మాడపాటి రామారావు, యనమద్ది రామకృష్ణ, తోట కృష్ణవేణి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే మేడారం వస్తాం అని మొక్కులు

**మేడారం జాతరలో మొక్కలు చెల్లించుకున్న**

**పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోరట్ల గూడెం గ్రామ నివాసి పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మేడారం లో మొక్కలు చెల్లించుకుంటామని మొక్కుకున్నా నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు శుక్రవారం మేడారం జాతరలో పాల్గొని మొక్కిన మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క సారక్కలు ప్రభుత్వం ఏర్పడేందుకు దయ చూపారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,జెర్రిపోతుల సత్యనారాయణ,మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు,సోమనబోయిన సాయి నవీన్,గుండు మహేష్,సుంకర భూచక్రవర్తి,జెర్రిపోతుల బాబి,షేక్ మహబూబ్ పాషా షేక్ సైదా,పాషా , జాన్ పాషా,అజీద్,సోహెల్, బడేమియ,గరిదేపల్లి నాగరాజు,బచ్చలకూరి వినోద్ పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్.!

**ఇక గులాబీ నీడన నిలువలేం**

**ఖమ్మంలో మూకుమ్మడిగా నేతల రాజీనామా బాట**

**పార్లమెంట్ ఎన్నికల ముంగిట భారీ కుదుపు**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మంలో బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. పార్లమెంట్ ఎన్నికల ముంగిట ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున నాయకులు రాజీనామా బాట పట్టారు. సీనియర్ నాయకుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ నేతృత్వంలోని ఆయన మిత్ర బృందం బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం ఓ హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలు, అగ్ర నేతల వ్యవహార శైలి కారణంగానే పార్టీని వీడిపోతున్నట్లు నాయకులు ప్రకటించారు. కమ్మ, రెడ్డి, కాపు, వైశ్య, మాదిగ, మాల తదితర అన్ని సామాజిక వర్గాలకు చెందిన ఓసీ, బీసీ, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్ నాయకులు పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. కుల, మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున నాయకులు మూకుమ్మడిగా రాజీనామా చేసి భవిష్యత్ లో ఖమ్మం సమగ్రాభివృద్ధికి కృషి చేసే వారికే తమ మద్దతు ప్రకటించనున్నామని వెల్లడించారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యమ పార్టీగా ప్రజలకు పరిచయం ఉన్న టీఆర్ఎస్ పార్టీని భారత రాష్ట్ర సమితి పేరుతో బీఆర్ఎస్ గా మార్చిన కారణంగా పార్టీ ఉద్యమ స్వరూపం పూర్తిగా మారిపోయిందనీ, జాతీయ పార్టీగా మార్పు చేసినప్పటికీ అందుకు తగిన కార్యాచరణను జాతీయ స్థాయిలో నిర్వహించలేకపోవడం వల్ల రాష్ట్రంలో పార్టీ పునాదులే దెబ్బతిన్నాయన్నారు. ఈ పరిణామంతో ప్రజల విశ్వాసం కోల్పోయామనీ, చివరికి వారి నుంచి వ్యతిరేకతను మూటగట్టుకుని అధికారం కోల్పోయామన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజా సమస్యలను ఆకళింపు చేసుకోవడానికి వంద రోజుల గడువు ఇవ్వాలనేది పార్టీ సిద్ధాంతమే. అయితే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మూడో రోజు నుంచే విమర్శించడం ప్రారంభించామనీ, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమైన వ్యవహారంగా మేం భావిస్తున్నామన్నారు. దీని వల్ల ప్రజల్లో పార్టీ మరింత పలుచన అయిందన్నారు. ప్రజాస్వామ్యయుతంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆర్నెల్లలో కూలుస్తామని చేసిన వ్యాఖ్యలు కూడా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైన చర్యగా భావించక తప్పదన్నారు. నాడు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అన్న ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూల్చిన నాదెండ్ల భాస్కర్ రావు చరిత్ర హీనుడిగా మిగిలిన సందర్భాన్ని మర్చిపోయి ప్రవర్తించడం విచారకరమన్నారు. కృష్ణా జలాలు ఖమ్మం జిల్లాతో పాటు పక్కనే ఉన్న నల్గొండ జిల్లా రైతుల పంట పొలాలకు ఎన్నో దశాబ్దాలుగా జీవం పోస్తున్నాయనీ, ఈ జలాల వినియోగం విషయంలో పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాన్ని కాపాడేవిధంగా మీరు తీసుకున్న చర్యలు తెలంగాణ ప్రజల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు రావడానికి కారణమైందని తెలిపారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అధికారంలో ఉన్న పార్టీ కృష్ణా జలాల విషయంలో సరైన వైఖరిని అవలంభించకపోవడం శోచనీయమన్నారు.

ఈ కారణాలతో పార్టీ జనంలో విమర్శల పాలవ్వడాన్ని మేము జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదనవ్యక్తంచేశారు. అందువల్లే ఖమ్మం నగరంలో కీలక విభాగాల నాయకులుగా ఉన్న మేము పార్టీ సాధారణ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామని నాయకులు ప్రకటించారు."బడుగు, బలహీనుల అభివృద్ధి కాముకుడు నందమూరి తారక రామారావు.. తాడిత, పీడిత వర్గాల బాంధవుడు ,రెండు రూపాయలకే కిలో బియ్యం చేతికిచ్చి ఆపన్నుల కడుపు నింపిన ఆపద్బాంధవుడు, మండల వ్యవస్థను తీసుకొచ్చి పరిపాలనా వికేంద్రీకరణకు మూలాలు చూపిన సిసలైన పాలకుడు, ఇవన్నీ వెరసి కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో నిలుపుకున్న తెలుగు రాముడు నందమూరి తారక రామారావు అలాంటి మహోన్నత వ్యక్తిని విమర్శిస్తారా..? అని విచారం వ్యక్తం చేశారు. అందరి బంధువైన ఆ మహానేతను అగౌరవ పరుస్తారా..? సినీ వినీలాకాశ వెండి తెరపై వెలుగులు చిమ్మి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ ను అవమానించే సాహసం మీకెక్కడిది..? అలాగే ఆ మహనేత రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకుని రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దిన చంద్రబాబు నాయుడుపైనా విమర్శనాస్త్రాలు సంధిస్తారా..? రాజకీయ కుట్రలతో 52 రోజుల పాటు జైలులో మగ్గించినా మచ్చలేని చంద్రుడిలా తిరిగొచ్చిన బాబునీ మీరు విమర్శిస్తారా..? అని ప్రశ్నించారు. తెలుగు నేలకు ప్రపంచ ఖ్యాతిని తెచ్చిన తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ని విమర్శించిన తెలంగాణ తండ్రీ కొడుకులు కేసీఆర్, కేటీఆర్ లను ఉద్దేశించి గులాబీ పార్టీ నేతలే వెళ్లగక్కిన ఆక్రోశమని, అలాగే నేటి తెలుగు తేజం చంద్రబాబును విమర్శించే నైతికత వారికెక్కడిదని ప్రశ్నిస్తున్నారన్నారు. ఈ ఫలితంగానే తాము టీఆర్ఎస్ పార్టీలో ఇక ఇమడలేమని గులాబీ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. తాము ఎవరి ప్రలోభాలకో లొంగి గులాబీ గూడుని వీడటం లేదని, కేసీఆర్, కేటీఆర్ లు తమ స్థాయికి మించి అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నందుకే తమ మనోభావాలు దెబ్బతిన్నాయని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఖమ్మం సమగ్రాభివృద్ధికి పాటు పడే వారికే తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని భావిస్తున్నట్లు పేర్కొంటున్నారు.

**పులిపాటి నేతృత్వంలో**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావుకి అత్యంత సన్నిహితుడు ఆయన. చూడగానే పేరు పెట్టి పిలుస్తూ ఆప్యాయంగా సంభోధించే చనువున్న నాయకుడు. పార్టీ స్థాపించిన నాటి నుంచి ఎన్టీఆర్ కి వెన్నంటే ఉండే అతి కొద్ది మంది వ్యక్తుల్లో ఆయన కూడా ఒకరు. తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర తెలుగు విద్యార్థి కన్వీనర్ గా, ఖమ్మం జిల్లా తెలుగు యువత ప్రెసిడెంట్ గా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శిగా పని చేశారు. ఎన్టీఆర్ గండిపేటలో శిబిరం నడిపిన సమయంలో వ్యక్తిగత ఆంతరంగికుడిగా కూడా విధులు నిర్వర్తించారు. అలాగే ఆ తర్వాత చంద్రబాబు నాయుడికి కూడా వ్యక్తిగత కార్యదర్శిగా పని చేశారాయన. ఆ నేత మరెవరో కాదు. డాక్టర్ పులిపాటి ప్రసాద్. మహానేతల వద్ద కీలక పదవుల్లో ఒదిగి పని చేసి కూడా నేడు పదవులకు దూరంగా ఉంటూ గులాబీ పార్టీలో కొనసాగారు. నిన్న మొన్నటి వరకు ఎంతో వినమ్రంగా పార్టీలో పని చేసిన ఆయన తనకు రాజకీయ గురువైన ఎన్టీఆర్ ను గౌరవించని పార్టీలో మనుగడ సాగించడం కష్టమని నిర్ణయించుకున్నారు. దైవ సమానుడిలా పూజించిన ఎన్టీఆర్ ను అవమానించిన గులాబీ పార్టీని వీడటమే సరైన విధానమని తలచారు. టీఆర్ఎస్ పార్టీ నుంచి వైదొలిగేందుకు సిద్ధపడిన డాక్టర్ పులిపాటి ప్రసాద్ నిర్ణయానికి మద్దతు పలుకుతూ ఆయన మిత్ర బృందంలో మరో 3 వందల మంది గులాబీ పార్టీని వీడారు. రాజకీయ గురువుగా భావించి అభిమానించే మహానేత నందమూరిని కించపరిచే పార్టీలో ఇక ఇమడలేనని నిర్ణయించుకున్న పులిపాటి నిర్ణయానికి వెన్నుదన్నుగా నిలుస్తూ కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా 3 వందల మంది ఆయన వెంట టీఆర్ఎస్ పార్టీని వీడారు. డాక్టర్ పులిపాటి ప్రసాద్ తో పాటు వంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, మందడపు వెంకటేశ్వరరావు, కంచర్ల దయాకర్, పీరునాయక్, సింగ్ శ్రీనివాసరావు, మాసెట్టి వరప్రసాద్ రావు, కాయల రాఘవయ్య గౌడ్, ఎండీ. ఖయూమ్, తొట్టి ఉపేందరమ్మ, బండారి నాగేశ్వరరావు, కుమ్మరి వెంకటేశ్వర్లు, జమలాపురం రామకృష్ణ, వల్లూరి తిరుపతిరావు, పీరునాయక్, సింగ్ శ్రీనివాసరావు, మాసెట్టి వరప్రసాద్ రావు, కాయల రాఘవయ్య గౌడ్, ఎండీ. ఖయూమ్, తొట్టి ఉపేందరమ్మ, బండారి నాగేశ్వరరావు, కుమ్మరి వెంకటేశ్వర్లు, జమలాపురం రామకృష్ణ, గోళ్ళ రాధాకృష్ణ, వరదా నర్సింహారావు తదితరులు బీఆర్ఎస్ పార్టీ వీడిన ప్రముఖుల్లో ఉన్నారు. ఈ పరిణామ నేపథ్యంలో జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై ఈ ప్రభావం ఉండబోతుందన్న ప్రచారం సాగుతోందని అభివృద్ధి కాముకులకే తమ మద్దతు అని పేర్కొన్నారు. వంచనకు లోనై, మనోభావాలు దెబ్బతీసుకొని తాము టీఆర్ఎస్ పార్టీలో కొనసాగలేమని చెబుతున్న పులిపాటి ప్రసాద్ ప్రస్తుతానికి తాము ఎలాంటి రాజకీయ పార్టీని ఆశ్రయించబోమని స్పష్టం చేశారు. స్వతహాగా స్వయం కృషిని నమ్ముకున్న తనకు రాజకీయ పార్టీల అండదండలు అవసరం లేదన్నారు. రానున్న రోజుల్లో ఖమ్మం నగరంతో పాటు జిల్లాను సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించే అభివృద్ధి కాముకులకు తాము వెన్నుదన్నుగా నిలుస్తామని డాక్టర్ పులిపాటి ప్రసాద్ ప్రకటించారు

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు ప్రధాన సెంటర్లో రాస్తారోకో చేస్తున్న నాయకులు కార్యకర్తలు







**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక మతోన్మాద విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎమ్మెల్ ప్రజా పంథ, తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ ఇతర కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం నేలకొండపల్లిలో చేపట్టిన బందు విజయవంతమైంది. ఈ సందర్భంగా ఖమ్మం కోదాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఆయా పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు కార్యకర్తలు మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను మూసివేశారు. నేలకొండపల్లి ప్రధాన సెంటర్లోని దుకాణాలు, బ్యాంకులు, పెట్రోల్ బంకులు, %శ్రీ%ఇతర వాణిజ్య సముదాయాలను స్వచ్ఛందంగా మూసివేసి బందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, మందడపు మురళీకృష్ణ, బొడ్డు బాబురావు, సామల మల్లికార్జునరావు, కె.వి చారి, మన్నె లింగారావు, మంకెనపల్లి నరసింహారావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ నాయకులు పగిడికత్తుల రామదాసు, చిర్రా బిక్షం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపిటీసీ బొడ్డ బొందయ్య, కుక్కల హనుమంతరావు, తెలుగుదేశం నాయకులు గోగినేని సీతారాంబాబు, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు కోటేశ్వరి, మధ్యాహ్న భోజన వర్కర్ సైదమ్మ, ఆశా వర్కర్ జ్యోతి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గండారపు రామారావు, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు గోపి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండ మండలంలో గ్రామీణ బంద్ ప్రశాంతం

**తెరుచుకోని విద్యా సంస్థలు, దుకాణాలు, బ్యాంకులు, కార్యాలయాలు**



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:** బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలకు నిరసనగా చేపట్టిన గ్రామీణ భారత్ బంద్ ముదిగొండ మండలంలో, ప్రశాంతంగా ముగిసింది.కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు అదేవిధంగా ఉపముఖ్యమంత్రి ఆదేశానుసారం జిల్లా అధ్యక్షుల ,మండల అధ్యక్షుల సహకారంతో దేశ కార్మికుల కోసం శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమ్మెలో పాల్గొన్నారు.ధర్నాలో భాగంగా, బాణాపురం వల్లభి గ్రామాలలో ఉన్న ఇండియన్ ఓవర్సీస్,ఐఓబి, బ్యాంకులను,ప్రభుత్వ పాఠశాలలను మూసి పాటించారు. ఈ సందర్భంగా వల్లభి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పిల్లుట్ల రాఘవ అధ్యక్షతన నిర్వహించిన భాస్కర్,నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న పంజాబ్, హర్యానా రైతులపై కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన హింసకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. మోడీ నియంతృత్వ పోకడలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. పదేళ్ల పాలనలో కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ వర్గాలకు సహకరించే విధంగా లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చారన్నారు. దేశంలో ఒకే పార్టీ, ఒకే మతం ఒకే భాషను స్థిరీకరించుకునేందుకు మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. మరోసారి బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే లౌకిక రాజ్యాంగాన్ని మనువాద రాజ్యాంగంగా మారుస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకిక పార్టీల ఉనికి లేకుండా చేయాలని చూస్తున్నారన్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాచేపల్లిలో గణపారపు కృష్ణయ్య మృతి

**మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన**

**కాంగ్రెస్ మండల నాయకుడు ముత్తినేని వీరయ్య**



**నేలకొండపల్లి మనమే సాక్ష్యం :** మండల పరిధిలోని నాచేపల్లి గ్రామం లో మరణించిన గణపారపు కృష్ణయ్య మరణించాడు అన్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ముత్తినేని వీరయ్య మృతదేహాన్ని సందర్శించి పార్థివ దేహానికి పూలమాల పూలు వేసి నివాళులర్పించారు. మరణించిన మృతుని కుటుంబానికి ఐదువేల(5,000)వేలు రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. మృతదేహానికి నివాళులు అర్పించిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షులు ముంద్రా నాగప్రసాద్,మాజీ ఎంపిటిసి మక్తాల రామకృష్ణ,రాయల రాజేందర్,రిటైర్డ్ టీచర్ పచ్చా జగన్ మోహన్ రావు,మండల యువజన నాయకులు యాతాకుల శ్రీనాథ్,గార్లపాటి లక్ష్మీనారాయణ,కళ్లెం శ్రీనివాసరావు,సిపిఐ నాయకులు రాయల ఆంజనేయులు,యర్రా జగదీష్, గోగుల శ్రీను,శేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్రైస్తవులు ఏది కావాలంటే అది తినండి

**త్యాగం కడుపులో కాదు హృదయంలో ఉండాలి**

**తల్లిదండ్రులకు అన్నం పెట్టండి**

**వృద్ధాప్యం లో ఉన్నవారిని ఆదుకోండి**

**పోప్ ఫ్రాన్సిస్ ప్రపంచ క్రైస్తవులకు ఉపవాసం ప్రారంభ సందేశం.**



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 16 ఖమ్మం నగరం ప్రపంచ ప్రఖ్యాత ప్రపంచ మానవాళి కోసం ప్రభువైన క్రీస్తు మానవుల కోసం సిలువలో మరణించారు. పోప్ ఫ్రాన్సిస్ సందేశం ఈస్టర్ వరకు ఈ తపస్కాల ఉపవాస దీక్షలో ఏది కావాలంటే అది తినండి త్యాగం కడుపులో కాదు హృదయంలో ఉండాలి, వారు మాంసం తినకుండా మానుకుంటారు కానీ వారు తల్లిదండ్రులు బంధువులు తోబుట్టువులు లేదా బంధువులతో మాట్లాడరు కానీ వాళ్ళ తల్లిదండ్రుల వద్దకు వెళ్లడం లేదా తల్లిదండ్రులు వీరి దగ్గరికి రావడానికి ఒప్పుకోరు, పేదవారికి ఆహారం పంచుకోరు పిల్లలను వారి తల్లిదండ్రులకు చూపించరు తాతయ్యలు తమ మనవాళ్లు మనవరాలను చూడకుండా నిషేధించడం ఇతరుల జీవితాలను విమర్శించడం, చేపలను తినడం మానేస్తే అది మిమ్ములను సాధువుగా మార్చదు, ఇతరులకు వెలుగుగా చూసుకోవడమే ద్వారా దేవునితో లోతైన సంబంధాన్ని కలిగి ఉండడానికి ప్రత్యామ్నే సేయడం మంచిది, అహంకారం లేకుండా మరింత హృదయపూర్వకంగా ఉందాం పేదల పట్ల జాలీ దయకరణ కలిగి ఉండాలి ఇదే తపస్కాల సందేశం. పోప్ ఫ్రాన్సిస్

# సింగరేణిలో సార్వత్రిక సమ్మె విజయవంతం..



**గొర్రెలు,గేదెలు రోడ్డుపై నిలిపి నిరసన**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 16) మండలంలోని బీజేపీ యేతర అఖిలపక్షాలు,ప్రజాసంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె%--%గ్రామీణ బంద్ పిలుపులో భాగంగా కారేపల్లి మండలంలో శుక్రవారం బంద్‌ను సంపూర్ణంగా జరిగింది. ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు మూత పడ్డాయి, ఆటోలు నడవలేదు. కారేపల్లి ప్రధాన వీధులలో అఖిల పక్షం నాయకులు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో గొర్రెలు, గేదెలను నిలిపి వినుత్నంగా నిరసన తెలిపారు. రైతు, కూలీలు, కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడి విధానాలను నిరసించారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కారేపల్లి క్రాస్ రోడ్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర, వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, ముండ్ల ఏకాంబరం, పాసిన్ని నాగేశ్వరరావు, సీపీఐ(ఎంఎల్) ఎన్డీ నాయకులు వై.ప్రకాశ్, వై.జానకి, మాస్‌లైన్ నాయకులు గుగులోత్ తేజా, రావూరి నాగేశ్వరరావు, పులకాని సత్తిరెడ్డి, సీపీఐ నాయకులు సీతామహాలక్ష్మి, బోళ్ల రామస్వామి, చెరుకూరి నర్సయ్య, చింతల హనుమంతు, కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాశ్, దారావత్ భద్రునాయక్, సీఐటీయు నా య కు లు ఎస్.నాగమణి, శనగ రాంబాబు, కేలోత్ రవి, ఆరెల్లి శ్రీరాములు, హుస్సేన్, బోళ్ల కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

**సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఉపాధ్యాయుల నిరసన**

కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం పేరుతో మతతత్వం జప్పించటం, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై ఉపాధ్యాయులు సార్వత్రిక సమ్మెకు సంఫీుభావంగా నిరసన తెలిపారు. నల్లబ్యాడ్జీలు ధరించి విధులను హాజరైనారు. భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నపై కేంద్రప్రభుత్వం నిర్బాంధాలు విధించటం, లెబర్ కోడ్‌ల పేరుతో కార్మిక హక్కులను కాలరాయటం, ఆయిల్, గ్యాస్ ధరలు పెంపు, ప్రయివేటీకరణ విధానాలను నిరసిస్తూన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో యూటీఫ్ మండల అధ్యక్షకార్యదర్శలు కేవీ.కృష్ణారావు, బీ.మంగీలాల్, టీపీటీఎఫ్ అధ్యక్షకార్యదర్శులు జీ.వెంకటేశ్వర్లు, ఎం. హరీష్, ఉపాధ్యాయులు రామోజీ, రాజేష్, ఈర్య, వీరన్న, సక్రాం, మాన్‌సింగ్, కాంతారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

